చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

ఎన్నికలకు సిద్ధం అని జగన్ తన సభల్లో అంటున్నారు. కానీ ఓటమి భయంతో పూర్తిగా సందిగ్ధంలో ఉన్నారు. జగన్ టికెట్లు ఇస్తున్నా పోటీకి అభ్యర్థులు దొరకడం లేదు. జగన్ బటన్ నొక్కుడం వల్లే 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. జాబ్ కేలండర్ కు జగన్ ఎందుకు బటన్ నొక్కలేదో సమాధానం చెప్పాలి. మద్య నిషేధం..సీఎంఎస్ రద్దు హామీలకు బటన్ ఎందుకు నొక్కలేదో చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో ఓటుతో ప్రజలు నొక్కే బటన్ తో జగన్ ఇండికెక్కడం ఖాయం.

– నారా చంద్రబాబునాయుడు

భారతరత్న పురస్కారాలపై అచ్చెన్నాయుడు హర్షం 2

తెలుగువారందరికీ గౌరవం : లోకేష్ 4

అనుకూల అధికారిని సీఈఓ ఆఫీసులో చొప్పించిన వైసీపీ: షరీఫ్ 8

మరో మూడు భారతరత్నాలు

పీవీ, స్వామినాథన్, చరణ్‌సింగ్‌లకు దేశ అత్యున్నత పౌర పురస్కారం

7

పీవీ.. తెలుగు టీవీ!

వేయిపడగల మేధావి!!

2

పీవీకి భారతరత్నం.. మనందరికీ గర్వకారణం

అమరావతి: భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు మరణానంతరం భారతరత్న ప్రకటించడంపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేల ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. భారతరత్న పురస్కారానికి ఆయన అన్ని విధాలా అర్హుడని కొనియాడారు. సుప్రసిద్ధ పండితుడు, నాయకుడు, ఆర్థికవేత్త, రచయిత, రాజనీతిజ్ఞుడు, బహుభాషావేత్త, మానవతావాది మన పీవీ నరసింహారావు అని కీర్తించారు. పీవీ నరసింహారావు దృఢమైన నాయకత్వంలో అంకురించిన ఆర్థిక సంస్కరణలు కష్టకాలంలో దేశాన్ని ముందుకు నడిపించాయని చంద్రబాబు వివరించారు. మహోన్నత భారతదేశానికి ప్రపంచవేదికపై సమున్నత స్థానం లభించిందంటే అది పీవీ దార్శనికత వల్లేనని స్పష్టం చేశారు. అనేక సందర్భాల్లో ఆ మహనీయుడిని కలుసుకోవడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తానని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రం పట్ల, దేశం పట్ల ఆయన ఆలోచనా దృష్టి నుంచి స్ఫూర్తి పొందుతుంటానని వివరించారు.





మేకపోతు గాంభీర్యం
ఫ్యాను పార్టి నైజమే!
ఓడిపోతు ప్రగల్భాలు
నియంతలకు సహజమే!!

మీరిచ్చిన హామీలే
బూమరాంగ్ బాణాలు
జనమిచ్చెడు ఫలితాలే
చారిత్రక పాఠాలు!!

సీ-ఓటరు సర్వేపై
చిన్నచూపు తమకేల..
కళ్లముందు అదేజరుగు
జననాడికి తిరుగేల!!

గాలివాటు వచ్చినారు
అది కూడా గెలుపేమి..?
అందుకోండి ఈసారికి
చారిత్రక ఓటమి!!

-మహాదేవ

వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో

టీడీపీ విజయం తథ్యం

- కుట్రలతోనే చంద్రబాబును జైలుకు పంపారు
- రాష్ట్ర భవిష్యత్తు గురించే చంద్రబాబు తపన
- బాధిత కుటుంబాలను ఆదుకోవడం మా బాధ్యత
- నందిగామ 'నిజం గెలవాలి' పర్యటనలో భువనేశ్వరి ఉద్ఘాటన

6

మీకు అండగా మేముంటాం

- కుంగిపోవద్దు.. తోడుగా నిలుస్తాం
- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో పర్యటన

విధ్వంసక ఆర్థిక విధానాలతో

రాష్ట్రం సర్వనాశనం

- జగన్‌రెడ్డి పాలనలో బడ్జెట్ కేటాయింపులకు విలువ లేదు
- ధ్వజమెత్తిన టీడీపీ నేత యనమల రామకృష్ణుడు

4

ఎన్నికల వేళ

ఢిల్లీకి ఎందుకు జగన్‌రెడ్డి?

తెదేపా - బీజేపీ పొత్తును అడ్డుకోవడానికా?

- ఐదేళ్ల నిద్ర తరువాత రాష్ట్ర ప్రయోజనాలు గుర్తొచ్చాయా?
- టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు విమర్శ

8

ఎన్నికల ముందు బీసీ కులగణన

ఎవరిని మోసగించేందుకు?

- బీసీలను వంచించేందుకే వాలంటీర్లతో బీసీ కులగణన
- వాలంటీర్లు అనుసరిస్తున్న ప్రక్రియకు విశ్వసనీయత, చట్టబద్ధత ఉంటాయా?
- జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డ కొల్లు రవీంద్ర

9

పీవీ.. తెలుగు తీవీ!

వేయిపడగల మేధావి!!

మౌనంగానే ఎదగమనీ మొక్క నీకు చెబుతుంది. ఎదిగినకొద్దీ ఒదగమనీ అర్థమందులోఁవుంది. -సాహిత్య ప్రాధాన్యత, చైతన్య స్రవంతిల సమ్మేళ సంలా కనిపించే ఇలాంటి తెలుగు పాట రాయడానికి ఎక్కడో ఒక ఇన్‌స్పిరేషన్ ఉంటుంది. రచయిత చంద్ర బోస్.. బహుశ పీవీ నరసింహారావు లాంటివాళ్ల జీవిత కథలు చదివిన స్ఫురణతో రాసిన పాటై ఉండొచ్చు. ఈ రెండు పంక్తులు-పీవీని విశ్లేషించుకోడానికే అన్నట్లే ఉంటాయి. ఎదగడం, ఒదగడం సులువైన పదాల్లానే అనిపించినా -ఆ రెండిటినీ జీవితంలో ఆవిష్కరించటానికి మధ్యనుండే 'స్ట్రగుల్' చిన్నదేం కాదు. అది-అనితరసాధ్యం, అని ర్వచనీయం. ఏ తరం భారతీయుడైనా సింపుల్‌గా పీవీ అని పిలుచుకునే పాములపర్తి వెంకట నరసింహారావు జీవితానికి ఆ 'స్ట్రగుల్' వర్తిస్తుంది.అతి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి.. అత్యంత సామాన్య విద్యా భ్యాసాన్ని సాగించి... దేశభక్తిని వంటబట్టించుకున్న ప్రభావంతో రాజకీయాలోకి -ఆధునిక భారత రాజకీయ చరిత్రపైన తనదైన ముద్రవేసిన తెలుగు బిడ్డ -పీవీ నరసింహారావు. ఆ సాధారణ వ్యక్తే -భావి భారతగతి మార్చిన సంస్కర్త అయ్యాడు. అప్పుల భార తాన్ని అభివృద్ధి వైపు నడిపించాడు. భారత ఆర్థిక మూలాల బలోపేతానికి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నాడు. ఆర్థిక రంగం నుంచి అణుశక్తి కార్య క్రమం వరకు, అంతర్గత భద్రత నుంచి విదేశాంగ విధానం వరకు అన్నింటిపైనా తనదైన ముద్రవేసిన తెలుగుబిడ్డ పీవీ- అధునిక భారత చరిత్రను మేలు మలుపు తిప్పిన ఈ రాజనీతిజ్ఞుడు.. కడవరకూ ఒడిగే ఉన్నాడు. అలాంటి వ్యక్తికి ఆలస్యంగానైనా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం.. భారత్‌ను భారతే గౌరవించుకున్నట్లు.

పీవీ నరసింహారావు 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో జన్మించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగరలో ప్రాథమిక విద్య, హనుమకొండలో ఉన్నత పాఠశాల విద్య అభ్యసిం చారు. ఉస్మానియా వర్సిటీ నుంచి బీఏ, నాగ్‌పూర్

వర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పట్టా తీసుకున్నారు. అలహాబాద్‌లో సాహిత్య రత్నను అభ్యసించారు. 1957లో ఎమ్మెల్యేగా రాజకీయ జీవితం ప్రారంభించి కరీంనగర్ జిల్లా మంథని ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1971 సెప్టెంబర్ 30 నుంచి 1973 జనవరి 10 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 4వ ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు. 1991 జూన్ 21 నుంచి 1996 మే 16 వరకు భారత ప్రధానిగా సేవలందిం చారు. తెలుగువాడు ప్రధాని కావడం గర్వకారణంగా భావించిన నాటి సీఎం ఎన్టీఆర్.. సంద్యాల లోక్‌సభ నుంచి పీవీ పోటీ చేస్తే టీడీపీ తరఫున పోటీ పెట్ట కుండా మద్దతు తెలిపారు. దీంతో పీవీ 5లక్షల ఓట్ల మెజార్టీతో సంద్యాల ఎంపీగా గెలిచారు. అధిక మెజా రిటీ సాధించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్నారు.

ఆధునిక ఆలోచనలతో..

దేశం ఆర్థికంగా దివాలా తీసే స్థితిలో ఉన్నపుడు -పీవీ ప్రధాని పీఠాన్ని అధిష్టించారు. అప్పటివరకూ అనుసరించిన విధానాలకు తోడు, గల్ఫ్ యుద్ధం ప్రభావంతో భారత్ ఆర్థిక పరిస్థితి అప్పటికే అగమ్య గోచరంగా ఉంది. గండం నుంచి గట్టెక్కడానికి 67 మెట్రిక్ టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్లలో తాకట్టు పెట్టి 007 మిలియన్ డాలర్ల అప్పు తెచ్చుకోవాల్సిన దుస్థితిలో పడ్డాం! అలాంటి సమయంలో ప్రధాని అయిన పీవీ- మన్మోహన్‌ను తోడు చేసుకుని సంస్క రణల రథాన్ని పరుగులు తీయించారు. విశ్వవిపణికి భారత్‌ను అనుసంధానించారు. 1992కల్లా ఆర్థిక సంక్షోభాన్ని అదుపు చేసి, తాను దిగిపోయే నాటికి జీడీపీ వృద్ధిని 7.6 శాతానికి చేర్చారు. 'ఆర్థిక సంస్కర ణల అమలుకు రాజకీయంగా తోడ్పాటునివ్వడానికి తగిన దార్శనికతా ధైర్యమూ పీవీ నరసింహారావు కనబరచారు. ఆ థీమా ఉన్న ప్రధానమంత్రిగా పీవీ చరిత్రలో అందరికన్నా మిన్నగా నిలిచిపోతారు' అన్న ఆర్బీఐ మాజీ గవర్నర్ వై.వేణుగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు అక్షరసత్యాలు.

ఆర్థిక వ్యవస్థను సంస్కరించే క్రమంలో ఏ ఒక్క ఉద్యోగిని, కార్మికుణ్ణి తొలగించకూడదన్న భావనతోనే పీవీ వ్యవహరించారు. దీనితో పాటు పేదలకు ప్రభు త్వమే వంద రోజుల పాటు పని కల్పించే ఉపాధి హామీ పథకా రచన సైతంచేశారు. పదేళ్ల తరవాత యూపీఏ పాలనలో అమలులోకి వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకానికి మూలాలు పీవీ మేధోమథ నంలో ఉన్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ సంస్కరణ నుంచి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు పర్యవేక్షణకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు వరకు అన్నింటా పీవీ వినూత్న ధోరణులనే అనుసరిం చారు.దేశీయవిధానాల్లో మార్పులు చేస్తూనే విదేశాంగ విధానాన్ని నూతనపథంలో నడిపించారు. 'నేటి'యాక్ట్ ఈస్ట్' విధానానికి మాతృక అయిన 'తూర్పు వైపు చూపునకు పీవీయే ప్రాణంపోశారు. తద్వారా ఆసియా లో చైనా ప్రాబల్యానికి పగ్గాలు చేయడంతో పాటు ఇండియాకు కొత్త మిత్రులను సంపాదించిపెట్టారు..

దేశభక్తుడైన రాజకీయవేత్త

అంతకు ముందు పరిస్థితులతో పోలిస్తే దేశాన్ని అన్ని విధాలా అభివృద్ధి బాటలో నడిపించినా- పీవీ ప్రభుత్వం 1996 ఎన్నికల్లో అపజయం పాలు కావడం పట్ల ప్రపంచ దేశాల్లో విస్మయం వ్యక్తమైంది. అయిదు దశాబ్దాల రాజకీయ జీవితంలో వ్యక్తిగతంగా ఎక్కడా ఎలాంటి అవినీతి మకిలీ అంటకపోయినా, ప్రధానిగా దిగిపోయిన తరువాత పీవీని కోర్టు కేసులు చుట్టుముట్టాయి. వాటన్నింటి నుంచి కడిగిన ముత్యం లా ఆయన బయటపడ్డారు. ఆయా కేసుల్లో తన తర పున వాదించిన న్యాయవాదులకు డబ్బు చెల్లించడా నికి హైదరాబాద్ లోని తన ఇంటిని అమ్మకానికి పెట్టారు! మాజీ రాష్ట్రపతి, 'భారతరత్న' అబ్దుల్ కలాం అభివర్ణించినట్లు పీవీ- 'రాజకీయవ్యవస్థ కన్నా దేశం గొప్పదని విశ్వసించే దేశభక్తుడైన రాజకీయవేత్త!

సంక్షేమానికి అంతే ప్రాధాన్యం

ఎన్ని సంస్కరణలు చేసినా విద్య, వైద్య రంగాలను మాత్రం ప్రభుత్వమే నిర్వహించాలని పీవీ ఎప్పుడూ చెప్పేవారు. 1990లో విద్యపై కేంద్రం కేవలం 951 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తే.. 1995 నాటికి పీవీ ప్రభుత్వం ఆమొత్తాన్ని రెట్టింపునకు పైగా (రూ.2042 కోట్లు) పెంచింది. అలాగే, ఆరోగ్య రంగానికి కేటా యింపులు, ఖర్చు సైతం ఈ అయిదేళ్లలో రెండింతలు అయ్యింది. ప్రైవేటురంగాన్ని ఇతోధికంగా ప్రోత్సహిం చి, తద్వారా సమకూరిన ఆదాయాన్ని ప్రజా సంక్షేమా నికి వెచ్చించడమనే కొత్త మార్గాన్ని భారతదేశానికి పీవీ పరిచయం చేశారు.

కళలంటే ప్రాణం..

భారతీయ కళలంటే పీవీ నరసింహారావుకు ప్రాణం. ఆయనకు సంగీతం, సినిమా, నాటకాలంటే అమితాసక్తి. భారతీయ ఫిలాసఫీ, సంస్కృతి, రచనా వ్యాసాంగం, రాజకీయ వ్యాఖ్యానం, భాషలు నేర్చుకోవడం, తెలుగు, హిందీలో కవితలు రాయడం, సాహిత్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. ఆయన రాసిన ఇన్‌సైడర్ నవల అప్పట్లో సంచలనం సృష్టించింది. మొత్తం ఎనిమిది నవలలు రాశారు. తెలుగులో విశ్వనాథ సత్యనారాయణ సుప్రసిద్ధ నవల 'వేయిపడగల'ను ఆయన 'సహస్రఫణ' పేరుతో హిందీలోకి అనువదించారు. పీవీ 17 భాషలను అనర్గళంగా మాట్లాడేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు.

పీవీ, చరణ్‌సింగ్, స్వామినాథన్‌కు భారతరత్న హర్షణీయం

కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన అచ్చెన్నాయుడు

అమరావతి: మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు కేంద్రప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు జాతి ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడైన పీవీ నరసింహారావు... ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివి. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టించారు. నేడు మనదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందంటే అందుకు ఆ రోజు పీవీ వేసిన పునాదులే కారణం. ప్రధానిగా చరణ్ సింగ్ అందించిన సేవలు మరువలేనివి. అలాగే ఎంఎస్ స్వామినాథన్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. తన పరిశోధనలతో నూతన వంగడాలు సృష్టించడంతో భారతదేశ వ్యవసాయ ముఖ చిత్రమే మారిపోయింది. ఇటువంటి భరతమాత ముద్దుబిడ్డలకు దేశంలోనే అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఇదేం కుసంస్కారం!

పీవీకి భారతరత్నపై స్పందించరా? జగన్ తీరును తప్పుబట్టిన లోకేష్

అమరావతి: తెలుగువారైన దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారంపై స్పందించేందుకు ఏపీ సీఎం జగన్‌రెడ్డి నిరాకరించటాన్ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తప్పుబట్టారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం జగన్ శుక్రవారం పార్లమెంట్ నుంచి ఐయటకు వస్తున్న క్రమంలో అక్కడ ఉన్న జాతీయ మీడియా ప్రతినిధులు.. భారత రాజకీయాల్లో శిఖర సమానులు, తెలుగు వ్యక్తికి అత్యున్నత పురస్కారం రావడంపై స్పందించాలని పదేపదే అడిగినా జగన్ పట్టించుకోలేదు. దీనిపై వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి స్పందిస్తారని చెబుతూ వాహనం ఎక్కి వెళ్లిపోయారు. జగన్ వైఖరిని టీడీపీ యువనేత లోకేష్ విమర్శించారు. ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావుకి భారతరత్న వంటి అత్యున్నత పురస్కారం దక్కడం తెలుగువారిగా మనమంతా గర్వపడాల్సిన సందర్భం.. అయితే దీనిపై స్పందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని నేషనల్ మీడియా కోరితే.. ఆయన

తప్పించుకున్న ధోరణి చాలా చాలా అవమానకరం. ఇదేమి కుసంస్కారం జగన్ అని లోకేష్ వ్యాఖ్యానించారు.

పరాకాష్టకు చేరిన జగన్‌రెడ్డి కులపిచ్చి

- రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో సొంత సామాజిక వర్గానికే పెద్దపీట
- కాపు, బలిజలని జగన్‌రెడ్డి రాజకీయంగా అణిచివేస్తున్నారు
- టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ విమర్శ

అమరావతి: పదవులన్నీ తన సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టి బడుగు, బలహీన వర్గాలను ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అణిచివేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ధ్వజమెత్తారు. రాష్ట్రం కంటే తన సామాజిక వర్గమే ఎక్కువని రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక లో జగన్‌రెడ్డి నిరూపించారని ఒక ప్రకటనలో అనగాని విమర్శించారు. మూడు రాజ్యసభ సీట్లలో రెండు సొంత వర్గానికి కేటాయించడమేనా జగన్‌రెడ్డి చెబుతున్న సామా జిక న్యాయమంటే అని ప్రశ్నించారు. రాయలసీమలో ప్రధానమైన బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్‌కు మొదట రాజ్యసభ సీటు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఆ ప్రకటన తడి ఆరక ముందే ఆయనను తొలగించి సొంత సామాజిక వర్గానికి చెందిన మేడా రఘునాథ రెడ్డికి కేటాయించడం బలిజల గొంతు కోయడం కాదా? రాజంపేట లోక్‌సభ సీటు కూడా సొంత సామాజికవర్గానికే అప్పగించారు. ఇప్పుడు బలిజ లను మరోసారి వంచించారు. నమ్మించి మోసం చేయ డం, నమ్మించి గొంతులు కోయటం జగన్ జీన్స్‌లోనే ఉంది. బడుగు, బలహీన వర్గాలంటే జగన్‌రెడ్డికి ముందు

నుంచీ చిన్నచూపు. కులపిచ్చితో కక్ష కట్టి రాజకీయ అవ కాశాలకు వారిని దూరం చేశారు. ఆర్థికంగా, రాజకీయం గా, సామాజికంగా బడుగు, బలహీన వర్గాలను అణిచి వేస్తున్న జగన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ఆయా వర్గాలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అనగాని స్పష్టం చేశారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

తప్పిన సభామర్యాద!

ఐదేళ్ల వైసీపీ ఏలుబడిలో అసెంబ్లీ నిర్వహణ ఓతంతు. ఆరు నెలలకు ఒకసారి నిర్వహించిన మొక్కుబడి సమావేశాల్లో ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించిన ఉదంతమే లేదు. ఐదేళ్లలో-అచ్చంగా అసెంబ్లీ పనిచేసిన కాలం 540రోజులే. పాలనకు మార్గదర్శకం కావాల్సిన అసెంబ్లీ-జగన్ అండ్ కో ఏలుబడిలో ఏ స్థాయికి దిగజారిందో చెప్పడానికి ఈ లెక్క చాలు. రాష్ట్రాల చట్టసభలు ఏడాదికి హీనపక్షం 45 నుండి 50 రోజులు సమావేశం కావాలని జాతీయ రాజ్యాంగ సమీక్షా సంఘం ఏనాడో సూచింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదికి పట్టుమని పది రోజులు కూడా నడవ లేదన్న వాస్తవాన్ని పీఆర్ఎస్ ధ్యయనం వెల్లడించింది. సభాసమయం కుదింపు, చర్చలకు దూరంగా చట్టాల రూపల్పన, ఆర్డినెన్స్ ఆమోదాలు.. ఇదీ 15వ శాసన సభలో కనిపించినతంతు. చివరి బడ్జెట్‌సమావేశాలనూ మొక్కుబడిగా ముగిందారు. పద్దులపై చర్చలేకుండా మందబలంతో బడ్జెట్‌కు ఆమోదంతెలిపి..అసెంబ్లీని ఉత్సవ విగ్రహంగా మార్చిన ఘనత జగన్ సర్కారుదే.అసెంబ్లీ అతికొద్దిపాటి పనికాలం లోనూ-పాలకపక్షం అబద్దాలు,విపక్షాల సస్పెన్షన్లతప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు.

ప్రజా సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించడం, పరిష్కరించడం ప్రజా ప్రతినిధుల ప్రాథమిక కర్తవ్యం. ప్రజాసమస్యలు ప్రస్తావించడానికి ప్రయత్నించిన ప్రతిపక్ష సభ్యులను చట్టసభలనుండి బయటకు నెట్టి, వారి హక్కులను, వారు నిర్వర్తించాల్సిన విధులను అడ్డుకొన్నారు. ప్రజోపయోగ అంశాలేవీ చర్చకురాకుండా మందబలంతో అడ్డుపడటం నిగ్గుచేటు. ప్రతిపక్షం లేవనెత్తిన ఏ అంశాన్నీ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలా కనిపించలేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం ప్రాథమిక హక్కును కాలరాసి.. అధికారపక్షం నియంతృత్వ పోకడ ప్రదర్శించడం అసెంబ్లీకే అమర్యాద.

రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సమస్యలతో హాహాకారాలు చేస్తున్నారు. అన్ని రంగాలూ కుదేలయ్యాయి. వ్యవసాయ సంక్షోభం, రైతు ఆత్మహత్యలు, నింగినంటిన నిత్యావసర ధరలు, పన్నుభారం, నిరుద్యోగం, ఎయిడెడ్ విద్యాసంస్థలు మూసివేత, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, జీపీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ నిధుల మళ్లింపు, విద్యుత్తు చార్జీల పెంపు, అప్పులు, తీవ్ర ఆర్థిక సంక్షోభం.. వంటి అనేక అంశాలన్నింటిపై సమగ్ర చర్చజరగాల్సి వుంది. కానీ ప్రభుత్వం సమస్యలు వదిలేసి స్వోత్కర్షలకే కాలాన్ని వెచ్చించింది.అసెంబ్లీలో సుదీర్ఘంగా వినిపించిన ముఖ్యమంత్రి భజన తప్ప, సమస్యలపై చర్చించేందుకు ఒక్క మంత్రీ, ఎమ్మెల్యే ముందుకు రాలేదు. విపక్షంపైకి మంత్రులు, ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి ఉసిగొల్పిన దృశ్యాలే ఎక్కువ. సమస్యలపై చర్చకు ససేమిరా అనడం, పట్టుపట్టిన విపక్షాన్ని సస్పెండ్ చేసి సభాకార్యక్రమాలు జరపడం జగన్ మార్క్ నిరంకుశత్వానికి నిలువుటద్దం. గతంలో ఎన్నడూ లేనివిధంగా అసెంబ్లీలో ప్రతీకారం, ద్వేషం వికృతరూపం దాల్చింది. శాసన సభలో మంత్రులు, శాసనసభ్యులు వాడిన భాష ప్రతిష్ఠనే మసక బార్చింది. శాసన సభ చివరి రోజు స్పీకర్ మాట్లాడుతూ సభాపతిగా ప్రతీసారి నిష్పక్షపాతంగా వ్యవహరించి విపక్షాలకూ సమాన అవకాశాలు కల్పించానన్నారు. నాకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషం లేదని స్పీకర్ తమ్మినేని మాట్లాడం పచ్చి అబద్ధం. స్పీకర్ స్థానానికి వున్న విలువను దిగజార్చుటమే.

గతంలో అనేకమంది స్పీకర్లుగా వ్యవహరించి ఆ స్థానానికివున్న ఔన్నత్యాన్ని, ప్రతిష్ఠను,గౌరవాన్ని ఇనుమడించి ప్రశంసలు అందుకున్నారు. పార్లమెంటరీ వ్యవస్థ లో కౌల్ అండ్ షర్దర్ నిష్ణాతులు. వారి ఆలోచన ప్రకారం స్పీకర్ ఇండిపెండెంట్, ఇంపార్షియల్, పొలిటికల్లీ న్యూట్రల్. రాజకీయ వివాదాలకు దూరంగా వుండాలి. గతంలో స్పీకర్లుగా వ్యహరించిన వారు ఈవిధంగా మాట్లాడి ఎరుగరు. రాజ్యాంగ బద్ధ పదవిలోవుండి అందరినీ సమానంగా చూడాల్సిన స్పీకర్ తమ్మినేని మాత్రం -ఏకపక్షంగా వ్యవహరించి అధికారపక్షానికి కొమ్ముకాచారు. ఏదైనా అంశంపై ప్రతిపక్షం పట్టుబడితే తీవ్ర స్వరంతో దురుసుగా మాట్లాడిన సందర్భాలు ఎన్నో. అయిదేళ్లుగా ఏ అంశంపైనా ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశమివ్వలేదు. ప్రతిపక్షం సభలో సమస్యలపై మాట్లాడకుండా మైకులు కట్‌చేసి ప్రజా సమస్యలపై చర్చకు వచ్చే అవకాశం ఇవ్వకుండా అధికారపక్షానికి అండగా నిలిచ్చారు. ప్రతిపక్ష సభ్యులను యూజ్‌లెస్ ఫెలోస్ అనడం,అధికారపార్టీ సభ్యులను మన సభ్యులని మాట్లాడటం, ప్రతిపక్ష సభ్యులు తనవాళ్లు కాదంటూ మాట్లాడటం అంటే స్పీకర్ స్థానానికి విలువను ఎంతదిగజార్చారో అర్థం అవుతుంది. వైసీపీ సభ్యులు ప్రతిపక్ష సభ్యులను కుక్కలతో పోల్చి మాట్లాడుతున్నా స్పీకర్ వారిని మందలించలేదు. ఆ మధ్య బ్లాక్ క్యాట్ కమాండోస్‌ను తొలగిస్తే ప్రతిపక్ష నేత చంద్రబాబు ఫినిష్ అయిపోతారన్నారు స్పీకర్ తమ్మినేని. ఈవిధంగా మాట్లాడి రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చిన స్పీకర్ అందర్నీ సమానదృష్టితో చూశానని, ప్రశ్నోత్తరాలకు సమయం ఇచ్చానని, నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా వ్యవహరించానని చెప్పుకోవడం విడ్డూరం.

మాటకు మాట

ఆడుదాం ఆంధ్రా క్రికెట్ కిట్‌లపై జగన్ ఫొటో వేస్తే తప్పేంటి?

- మంత్రి రోజా

కామన్ మ్యాన్:

తప్పులేదు తల్లీ. సీఎం కదా..! రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన విధ్వంసక ముఖ్యమంత్రి తరాలకు, చరిత్రకు గుర్తుండిపోవాలంటే.. ఫొటో వేసుకోకుంటే ఎలా? మీకు పనికొచ్చినా, రాకున్నా.. తోచిన ప్లేసులు ఇంకొన్ని చెప్తాం, అక్కడ కూడా వేసేయండి ఫొటోలు, ఎవరొద్దంటారో చూద్దాం!

వైవేల మైలు రాళ్లమీద.. వీధుల్లో చెత్త ఊడ్చే చీపుళ్లమీదా.. కాల్వల్లో పేరుకున్న గుర్రపుడెక్కమీదా.. మార్కెట్‌కొచ్చే వీత దొక్కులమీదా.. శ్మశానంలోని సమాధులమీదా.. మీ పాలనలో నిరువేదలే బిచ్చగాళ్లై ధర్మం కోసం చేతిలో పట్టుకుంటున్న బోర్చెల మీదా..! మీ ఇష్టం. మీ పాలన. మీ నాయకుడి ఫొటో. మేం వద్దంటే మాత్రం ఊరుకుంటారా? సందర్భంగా రావాలేగానీ.. మీ చేతుల్తో మీరు ఫొటోలు ఎత్తడైనా వేస్తారు. మా కళ్లతో మేము ఆ దృశ్యాలు చూస్తూనే ఉంటాం. కలికాలం!!

చైతన్యరథం

తరుముతున్న తప్పిదం!

ఎన్నికల వేళ. ఆశీర్వాదం తీసుకోవాల్సిన తల్లులపై దాడికి దిగి జగన్‌రెడ్డి సరిబద్ధతలోనే తప్పు చేశాడు. ఆశావర్కర్ల సమస్యలకు పరిష్కారం చెప్పకడం మానేసి. పోలీస్ దౌర్జన్యానికి దిగాడు. గత ఎన్నికలకు ముందు అక్కా అమ్మా చెల్లి అని వరసలు కలిపిన జగన్ - పీఠమెక్కాక ఆశా వర్కర్ల బతుకుల్ని గాలికొదిలేశాడు. ఇచ్చిన హామీలు నెరవేరకపోయాయి నాలుగేళ్లు నిరీక్షించిన మహిళలకు - ఆశాభంగమే అయ్యింది. రిక్తహస్తం మిగిలింది. తమను దగా చేసిన ద్రోహి జగన్‌అంటూ ఆశా వర్కర్లు చూపిస్తోన్న ఆక్రోశం - జగన్ పాలిట పెనుతాపమే. వ్యవస్థలను భ్రష్టం చేసిన జగన్. - తన ఓటమికి తనే మెట్టు కట్టుకుంటున్నాడు. నియంత పతనానికి తన ఇటుక తనే పేర్చుకుంటున్నాడు. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని గద్దె దించడమే - ఆశా వర్కర్ల చైతన్య సంకల్పంగా కనిపిస్తోంది.

ప్రజారోగ్యమే ప్రాధాన్యతాంశంగా చెప్పుకునే వైసీపీ సర్కారు - ఆరోగ్య పరిరక్షకులపై మాత్రం ఉక్కుపాదం మోపింది. ఆశా (ఆక్రి డేటెడ్ సోషల్ హెల్త్ అక్టివిస్ట్) - అన్న అందమైన పేరుతప్ప, వాళ్లకు బతుకుమీద ఆశలేకుండా చిదిమేసింది. బాలింతలు, గర్భిణులు, శిశువుల ఆరోగ్యాన్ని భుజానమోసే బాధ్యతలిచ్చిందే తప్ప.. హక్కుల ఊసెత్తితే అణిచివేతకు గురిచేస్తూ వచ్చింది. తాను గద్దె నెక్కడానికి ఆశాలను ఓట్లు మెట్లుగా వాడుకున్న జగన్.. అవసరం తీరాక ఆ తల్లులనే రోడ్డుమీదకు గెంటేశాడు. ఆశా తల్లుల కడుపుల్లో తన్నిం చాడు. ఎన్నికలకు ముందు సంక్షేమ పలుకులు పలికిన జగన్.. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో బతుకుమీద ఆశ లేకుండా చేశాడు. 'గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కర్యకర్త' అన్న మాటేగానీ, తమ ప్రభుత్వంలో గుర్తింపు లేదన్న విషయాన్ని చెప్పకనే చెప్పాడు.

వ్యవస్థలో తమ ఉనికి ఏమిటన్న సందిగ్ధం నుంచి చైతన్యవంత మైన 'ఆశా'లు -డిమాండ్ల సాధనకు ఉద్యమబాట పట్టారు. అహం దెబ్బతిన్న ప్రభుత్వం ఆశా వర్కర్లపై పోలీస్ జులుంకు దిగింది. నాలుగున్నరేళ్ల దగాను భరించలేక.. ఆక్రోశంతో బాధలు చెప్పు కోడానికి వచ్చిన మహిళలను రోడ్లపై ఈడ్చేశారు. మహిళలను తరిమి కొట్టారు. దుస్తులు ఊడిపోతున్నా.. మర్యాదను గాలికొదిలి బస్సుల్లోకి కుక్కారు. నిలదీసినవాళ్లను దారీ తెన్నూలేని ప్రాంతాలకు తీసుకెళ్లి వదిలేశారు. ఆశాల నిరసనలు, నినాదాలు, పోలీసుల నిర్బంధాలతో రాష్ట్రం దద్దరిల్లింది. ఇక్కడ -వేతనాలు పెంచాలని, పనిభారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు తమకూ వర్తింప జేయాలని కోరడమే 'ఆశా'లు చేసిన మహా నేరం, పాపం.

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఆశా వర్కర్ల వేతనం పెంపు ఫైలుపై తొలి సంతకం చేశాడు జగన్మోహన్‌రెడ్డి. కానీ -ఆచరణలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. పెంచిన జీతం ఒక్కనెలా సరిగ్గా ఇవ్వకపోగా, ఆశాలతో వెట్టిచాకిరీకి ఉపక్రమించాడు. పనివేళలు లేకుండా, చాకిరీ చేయిస్తూ ప్రాణాలను తోడేస్తున్నాడు. ఐదేళ్లుగా రాష్ట్రంలోని 42,168మంది ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత లేదు. సెలవులు లేవు. సంక్షేమం లేదు. యాప్‌లు అప్‌లోడ్ చేయాలని, జగనన్న సురక్ష పథకం కోసం రేయింబవళ్లు పనిచేయాలన్న వేధింపులను కార్యకర్తలు భరిస్తూనే వచ్చారు. ఒత్తిడి తెచ్చి మరీ పనిభారం మోపినా -మంచి కాలం రాకపోతుందా? అని ఆశా వర్కర్లు మౌనంగా పనిచేస్తూను వచ్చారు. గత ఐదేళ్లలో 299 మంది ఆశా వర్కర్లు పనివత్తిడి తట్టు కోలేక ప్రాణం విడిచారంటే-వాళ్ల దీనస్థితిని అర్థం చేసుకోవచ్చు. నిజానికి ఇవన్నీ ప్రభుత్వ హత్యలే. ఆశావర్కర్లను జగన్ రెడ్డే పొట్టన బెట్టుకున్నాడు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమల్లో భాగంగా అధికారులు ఒత్తిడితో ఆశా వర్కర్ కృపమ్మ పనిపోయింది. మృతు రాలి కుటుంబానికి నారా లోకేష్ రూ.2లక్షల ఆర్థికసాయం అంద చేశారు. జగన్‌రెడ్డి మాత్రం కృపమ్మ మృతిపై కనీసం స్పందించ లేదు. ఇదీ -మహిళల పట్ల జగన్‌రెడ్డి చిత్తశుద్ధి.

> *బాధ్యతాయుతమైన కర్తవ్య నిర్వహణలోవున్నా -వ్యవస్థలో గుర్తింపు లేకుండా పోవడాన్ని ఆశా వర్కర్లు జీర్ణించుకోలేకపోయారు. చట్టబద్ధమైన, హక్కుబద్ధమైన డిమాండ్ల సాధనకు రోడ్డెక్కిన ఆశాలపై -పోలీసు లాఠీలు కరాళనృత్యం చేశారు. తల్లులను చూసుకునే తల్లులన్న సృహ కూడా లేకుండా -ఆశా వర్కర్ల ఆందోళనను బూటుకాళ్లతో తొక్కించింది సర్కారు. వైసీపీ నిరంకుశ పాలనకు నిలువెత్తు నిదర్శనం - ఆ భయానక దృశ్యం.*

ఆశలు చిదిమేశారు..

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఆశా వర్కర్ల జీతాలు రూ.10,000కు పెంచుతూ తొలి ఫైలుపై సంతకం చేశాడు జగన్. ఇచ్చిన చేత్తోనే వెనక్కి లాక్కున్నట్టు -అదాయ పరిమితి నిబంధనతో ఆశా వర్కర్లను సంక్షేమానికి దూరం చేశాడు. ఈ సమ్మెంచి వంచిం చడాన్నే ఆశా వర్కర్లు భరించలేకపోయారు. క్షేత్రస్థాయిలో గర్భిణు లు, బాలింతలు, శిశువులకు వైద్యమందేలా చూసే ఆశా వర్కర్లకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా రోడ్డునపడేయడం -ఆశా వర్కర్ల జీవితాలు మరింత దుర్భరమయ్యాయి.

బాధ్యతాయుతమైన కర్తవ్య నిర్వహణలోవున్నా - వ్యవస్థలో గుర్తింపు లేకుండా పోవడాన్ని ఆశా వర్కర్లు జీర్ణించుకోలేక పోయారు. చట్టబద్ధమైన, హక్కుబద్ధమైన డిమాండ్ల సాధనకు రోడ్డెక్కిన ఆశాలపై - పోలీసు లాఠీలు కరాళనృత్యం చేశారు. తల్లులను చూసుకునే తల్లులన్న సృహ కూడా లేకుండా -ఆశా వర్కర్ల ఆందోళనను బూటుకాళ్లతో తొక్కించింది సర్కారు. వైసీపీ నిరంకుశ పాలనకు నిలువెత్తు నిదర్శనం - ఆ భయానక దృశ్యం. జీతం పెంచినట్టే పెంచి.. అంతకంటే ఎక్కువ సంక్షేమ లబ్ది దక్కకుండా చేయడం.. సామాజిక అసమానతకు పెద్ద ఉదాహరణ. 60 ఏళ్లకే రిటైర్మెంట్ పేరుతో ఉద్యోగాల నుంచి తొలగించడం అమానుషం.

టీడీపీ హయాంలో వరాలు

2014 నాటికి రూ.1,000గా వున్న ఆశావర్కర్ల జీతాన్ని రూ.3,000 వేలకు పెంచింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం. పోత్సాహకాల రూపంలో మరో రూ.3000 అదనంగా అందజేసింది. ఎన్టీఆర్ వైద్య సేవలో ఆశాలకు ప్రత్యేక విధులు అప్పగించి నెలకు రూ.8,500 ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంది. ఆశా వర్కర్లందరికీ చంద్రన్న బీమా వర్తింపు, ఉచితంగా యూనిఫాం, ఉచితంగా సెల్ ఫోన్లు అందచేసింది. ముఖ్యంగా రిటైర్మెంట్ నిబంధన నుంచి మినహాయించి పనిచేయగలిగినంత కాలం విధులు నిర్వర్తించేలా వెసులుబాటు కల్పించడంతో -ఆశా వర్కర్ల జీవితాలు ప్రవర్ధమానంగా వెలిగాయి.

జగన్‌రెడ్డి పాలన చాకిరీ

మహిళలను మభ్యపెట్టి గద్దెనెక్కిన జగన్ -ఆశా వర్కర్ల జీవితాలను బుగ్గి చేశాడు. జీతాలను రూ.10,000 వేల పెంచారన్న మాటేగానీ, ఏ ఒక్క నెలా సక్రమంగా అందించిన పాపాన పోలేదు. పనివేళలు తీసేసి వెట్టిచాకిరీలో మగ్గబెట్టాడు. సెలవులు లేవు. అంతకుమించి ఉద్యోగ భద్రతా లేదు. అంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వమిచ్చిన వరాన్ని రద్దుచేసి.. 60 ఏళ్లు దాటిన ఆశాలను ఉద్యోగాల నుంచి తొలగించటం మొదలెట్టారు. వారి స్థానంలో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సిఫార్సు చేసిన వారి నియామకాలు చేపట్టారు. అమ్మకానికి ఆశా ఉద్యోగాలను అంగడిలో పెట్టారంటే -ఆశా వర్కర్ల సంక్షేమంపై వైసీపీ చిత్తశుద్ధి అర్థం చేసుకోవచ్చు. రూ.10,000 వేతనం తీసుకునే వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి -వాళ్లను సంక్షేమ పథకాలకు దూరం చేశారు. అర్హత ఉన్నప్పటికీ ఆశా వర్కర్లకు పింఛను, ఇతరత్రా పథకాలు వర్తింపజేయకుండా కేవలం రేషన్, ఆరోగ్యశ్రీ కార్డుతో సరిపెడుతున్నారు.

ఆశా వర్కర్ల ఆగ్రహ జ్వాల

ప్రభుత్వ కాలపరిమితి పూర్తవుతున్నా -తమకిచ్చిన హామీలను నెరవేర్చక పోవడంపై ఆశా వర్కర్లలో ఆగ్రహ జ్వాల పెల్లుబికింది. తమను గ్రామ సచివాలయా లకు అనుసంధానం చేయడంతో పనిభారం మరింత పెరిగిందంటూ గళం విప్పారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని పోటెత్తారు. కరోనా బారినపడి మృతి చెందిన ఆశా వర్కర్ల కుటుంబాలకు రూ. 50 లక్షల బీమా అందించాలని, ఆశావర్కర్లకు ప్రభుత్వం ఇస్తున్న రూ.10 వేల జీతం విడతలవారీగా కాకుండా ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీపీఎల్ కింద ఉన్న ఆశా వర్కర్లకు సంక్షేమ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.లక్షలోపాటు జీతంలో సగం మొత్తం పెన్షన్ రూపంలో ఇవ్వాలంటూ ఆందోళనలకు దిగారు.

ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం ఆశా వర్కర్లను మభ్యపెట్టడమే తప్ప, చేసిందేమీ లేదు. నమ్మి అధికారం ఇచ్చినందుకు నట్టేట ముంచిగానున్న బాధ ఆశా వర్కర్లలో కనిపిస్తుంది. ఈ ఆక్రోశమే పెను తుపానై -జగన్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించటం భాయం.

- భారతి

విధ్వంసక ఆర్థిక విధానాలతో రాష్ట్రం సర్వనాశనం

- జగన్‌రెడ్డి పాలనలో బడ్జెట్ కేటాయింపులకు విలువ లేదు
- అసెంబ్లీకి చెప్పకుండా తెచ్చిన రూ.5 లక్షల కోట్ల రుణాలు ఏం చేశారు?
- ఆర్‌బీఐ నుంచి తీసుకున్న తాత్కాలిక అప్పులు రూ.1,18,039 కోట్లు ఏమయ్యాయి?
- ధ్వజమెత్తిన టీడీపీ నేత యనమల రామకృష్ణుడు

అమరావతి: జగన్‌రెడ్డి అనుసరించిన ఆరు విధ్వంసకర ఆర్థిక విధానాలతో రాష్ట్రం సర్వ నాశనమయిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. బ్యాడ్‌డెట్ (తప్పుడు రుణాలు), హై కరెప్షన్(విశృంఖల అవి నీతి), హై ఇన్‌ఫ్లేషన్(అధిక ద్రవ్యోల్బణం), హై అన్ ఎంప్లాయ్‌మెంట్(తీవ్ర నిరుద్యోగం), హై డెఫిసిట్స్(భారీ ద్రవ్య-రెవిన్యూ లోటు), నిస్టమ్స్ కొలాప్స్ (వ్యవస్థల నిర్వీర్యం) అనే ఆరు విధ్వంసకర ఆర్థిక విధానాలతో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా నాశనం చేశారని ఒక ప్రకటనలో యనమల ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి రాష్ట్రంలోని సహజవనరులను ఇష్టానుసారం దోచుకున్నారు. జగన్‌రెడ్డి బడ్జెట్‌లో రూ.6 లక్షల కోట్లు దోచుకున్నారని యనమల ఆరోపించారు.

2-3శాతం కంటే ఎక్కువ ఉండకూడని ద్రవ్యోల్బణం నేడు రాష్ట్రంలో 8.5 శాతంగా ఉంది. రాష్ట్రంలో పట్టభద్రుల నిరుద్యోగిత 24శాతం. 2018-19లో రూ.35,467గా ఉన్న ద్రవ్యలోటు 2022-23కి రూ.52,508 కోట్లకు చేరుకుంది. 2018-19లో రూ.13,899గా ఉన్న రెవెన్యూ లోటు 2022-23 నాటికి రూ.43,487కోట్లకు చేరుకుంది.రెవెన్యూ లోటు టీడీపీ హయాంలో మొత్తం రెవెన్యూ రాబడుల్లో 12.12 శాతం ఉంటే నేడు అది 28శాతంగా ఉంది. ఇది టీడీపీ హయాంలో కంటే రెండు రెట్లు కన్నా అధికమని యనమల తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక దుస్థితిపై అసెంబ్లీ సాక్షిగా చేదు నిజాలను దాచిపెట్టి మసిపూసి మారేడు కాయ చేసి రాష్ట్ర ప్రజలను మోసగించాలని వైసీపీ ప్రభుత్వం చూస్తోంది. జగన్‌రెడ్డి పాలనలో అసెంబ్లీ నుంచి అనుమతి పొందిన పద్దులకు సైతం విలువ లేకుండా చేశారు. అసెంబ్లీకి చెప్పేదొకటి చేసేది మరొకటిలా ఐదేళ్ల పాలన సాగింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి శాసనసభకు చెప్పి తెచ్చిన అప్పులని సైతం బుగ్గన దాచిపెట్టారు. ఇవికాక ఏడాదికి లక్ష కోట్లకు పైగా బడ్జెటేతర అప్పులు తెచ్చారు. ఈ లెక్కన ఐదేళ్లలో రూ.5లక్షల కోట్లు కేవలం బడ్జెటేతర అప్పులే ఉన్నాయని యనమల స్పష్టం చేశారు.

ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ ప్రసంగాన్ని అబద్ధాల తేనెతుట్టెలా తియ్యగా పలికారు. 2022-23 ఏడాది మొత్తం రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) నుంచి తెచ్చిన తాత్కాలిక అప్పులతోనే నడిపింది. ఏడాదిలో 365 రోజుల్లో 24 రోజులు తప్ప మొత్తం ఏడాది చేబదుళ్లతోనే గడిచింది. ఓడీ 152 రోజులు తీసుకున్నారు. ఈ విధంగా ఆర్‌బీఐ ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రూ.1,18,039 కోట్లు ఏం చేశారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. జగన్‌రెడ్డి పాలన మొదలైన ఏడాది నుంచి చివరి ఏడాది వరకు ఏడాదికి లక్ష కోట్లకు దొవ్వున ఐదేళ్లలో రూ.5లక్షల కోట్లు కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకున్నారు. ఈ అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో కాగ్‌కు సైతం చెప్పలేదు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అప్పులపై కేంద్రం, ఆర్‌బీఐ కూడా హెచ్చరించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వరంగ సంస్థలకు అప్పులు ఇచ్చేటప్పుడు

జాగ్రత్త ఉండాలని బ్యాంకులను ఆర్‌బీఐ హెచ్చరించింది. ఐదేళ్లలో జగన్‌రెడ్డి రూ.7.80 లక్షల కోట్లు అప్పులు చేసినా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం. 2022-23లో తీసుకున్న బడ్జెట్ అప్పులు రూ.67,985 కోట్లు అయితే అందులో నుంచి రాష్ట్రానికి ఆస్తులు సృష్టించే మూలధన వ్యయానికి చేసిన ఖర్చు కేవలం రూ.9,017 కోట్లు మాత్రమే. ఇది రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 0.55 శాతం మాత్రమేనని యనమల తప్పుబట్టారు.

ఖర్చు చేయకుండా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (ఎస్‌జీఎస్‌టీ) ఎలా పెరుగుతుంది?

రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2021-22లో 11,22,837 కోట్లు ఉండగా 2022-23లో 13,17,728 కోట్లకు పెరిగిందని తప్పుడు లెక్కలు ప్రచురించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి శూన్యం. ఆర్.టి.ఐ ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం జగన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో రాష్ట్రంలో గ్రౌండ్ అయిన పరిశ్రమలు కేవలం 18. వాటి విలువ కేవలం రూ.5,710కోట్లు. వాటి ద్వారా కల్పించబడ్డ ఉద్యోగ అవకాశాలు 9,158. టీడీపీ ఐదేళ్ల హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమల సంఖ్య 40, 969, పెట్టుబడులు రూ.11,17,907 కోట్లు, 13,88, 733మంది ఉపాధి అవకాశాలు పొందారు. గత పదేళ్లలో టీడీపీ,వైకాపా ప్రభుత్వాలు వివిధ రంగాలకు చేసిన వాస్తవఖర్చుల శాతాలుచూస్తే... వ్యవసాయంలో టీడీపీ ప్రభుత్వం 86శాతం ఖర్చుచేస్తే వైకాపా ఖర్చు చేసింది 71శాతం. గ్రామీణాభివృద్ధిలో టీడీపీ 121శాతం ఖర్చు చేస్తే.. వైకాపా చేసింది 72శాతం. నీటిపారుదల, వరద నివారణ పనుల్లో టీడీపీ 102శాతం ఖర్చుచేస్తే, వైకాపా చేసింది 59శాతమే. తాగు నీరు, పారిశుద్ధ్యంలో టిడిపి 130శాతం ఖర్చు చేస్తే.. వైకాపా చేసింది కేవలం 61 శాతం మాత్రమే. వివిధ రంగాలకు బడ్జెట్‌లో కేటాయించిన ప్రకారం ఖర్చు చేయకుండా రాష్ట్ర స్థూల ఉత్పత్తి ఏ విధంగా పెరుగు తుంది? రాష్ట్ర తలసరి ఆదాయం ఎందుకు పెరుగుతుంది? రాష్ట్రస్థూల ఉత్పత్తిపై వైకాపా ప్రభుత్వం చెప్పే వన్నీ దొంగ లెక్కలే అని యనమల దుయ్యబట్టారు.

జగన్‌రెడ్డి పాలనలో పేదలు మరింత పేదలయ్యారు

బుగ్గన బడ్జెట్ ప్రసంగంలో పేదలు తగ్గారని అబద్ధాలు చెప్పారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో మన రాష్ట్రం స్థానం ఎక్కడో చెప్పకుండా పేదరికం తగ్గిందని చెప్పడం అవివేకం. వాస్తవానికి జగన్‌రెడ్డి పాలనలో పేదలు మరింత పేదలయ్యారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో మన రాష్ట్రానిది 13వ స్థానం.హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో మనది 20వ స్థానం. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ,తమిళనాడు,కర్ణాటకలు పేదరిక నిర్మూలనలో మనకంటే ఎంతో మెరుగైనస్థానాల్లో ఉన్నాయి. మన కంటే మనరులు తక్కువైన పొరుగు రాష్ట్రం తెలంగాణ..మనకంటే మెరుగైన స్థానంలో నిలిచింది. పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేయాల్సిన ఆరోగ్యశ్రీకి కూడా జగన్‌రెడ్డి రూ.1200 కోట్లు బకాయి పెట్టారు. ఇదేనా పేదరిక నిర్మూలన అని యనమల ప్రశ్నించారు.

స్వామినాథన్, చరణ్‌సింగ్‌లకు భారతరత్నపై చంద్రబాబు హర్షం

డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించటం పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఆ మహనీయుల మరణానంతరం ప్రకటించిన ఈ పురస్కారం భారతదేశ అభివృద్ధికి, పురోగతికి, వ్యవసాయ రంగానికి వారు చేసిన గణనీయమైన కృషికి ఘన నివాళిగా చంద్రబాబు పేర్కొన్నారు. హరిత విప్లవ పితామహుడిగా కీర్తినొందిన డాక్టర్ స్వామినాథన్ భారతదేశాన్ని ఆహారధాన్యాల కొరత నుండి స్వయంసమృద్ధి సాధించిన దేశంగా మార్చడంలో కీలక పాత్ర పోషించారు. చౌదరి చరణ్ సింగ్‌ను "రైతుల ఛాంపియన్" అని ప్రేమగా గుర్తుంచుకుంటారు. రైతుల శ్రేయస్సు కోసం ఆయన అవిశ్రాంతంగా పోరాడారని చంద్రబాబు పేర్కొన్నారు.

తెలుగువారందరికీ గౌరవం

పీవీకా భారతరత్న పురస్కారంపై లోకేష్ హర్షం

దేశ గమనాన్ని సమూలంగా మార్చివేసిన ఆర్థిక సంస్కరణల సృష్టికర్త, దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం.. తెలుగువారందరికీ నిజమైన గౌరవం, గర్వకారణమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభివర్ణించారు. పీవీ కి భారతరత్న పురస్కారం ప్రకటన ఇటీవలి కాలంలో విన్న అత్యంత శుభవార్త అన్నారు. నేడు మన దేశం ప్రపంచంలోని అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా విరాజిల్లుతోందంటే, దానికి ఆ నాడు ఆర్థిక సంస్కరణల పేరుతో పీవీ చేసిన పునాదులే కారణమన్నారు. కొట్లాదిమంది జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చిన గొప్ప నాయకుడికి నా వినయపూర్వకమైన నివాళులు అని లోకేష్ పేర్కొన్నారు.

రేపు మహాస్వాప్నికుడు పుస్తక ఆవిష్కరణ

ముఖ్య అతిథిగా పాల్గొనున్న మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాలనపై ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ విక్రమ్ పూల రచించిన మహా స్వాప్నికుడు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం రేపు (11-02-2024) సాయంత్రం 4 గంటలకు విజయవాడ వెన్యు కన్వెన్షన్ సెంటర్ నందు మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి గోపాల గౌడ ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పుస్తక ప్రచురణకర్త వెంకట్ కోమారి పిలుపునిచ్చారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు
సీఐడీ చార్జిషీట్‌ను తిరస్కరించిన ఏసీబీ కోర్టు

విజయవాడ: ఏసీబీ కోర్టులో సీఆఐడీకి మళ్లెదురైంది. ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్‌ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, లింగమనేని రమేశ్, లింగమనేని రాజశేఖర్‌లతో పాటు మరికొందరిని నిందితులుగా పేర్కొంటూ ఏపీ సీఐడీ గురువారం దాఖలు చేసిన చార్జిషీట్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. చార్జిషీట్ వేయాలంటే సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.

కుక్క కాటు.... చెప్పు దెబ్బ

నీలివార్త

అప్పులు తగ్గించి... సంపద పెంచాం

(అసెంబ్లీలో బుగ్గన ప్రకటన)

- సాక్షి వార్త

నిప్పులాంటి నిజం

- రాష్ట్ర ఆర్థిక దుస్థితిపై అసెంబ్లీ సాక్షిగా చేదు నిజాలను దాచిపెట్టి రాష్ట్ర ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయాలని వైసీపీ ప్రభుత్వం చూస్తోంది. జగన్‌రెడ్డి ఐదేళ్లలో రూ.6 లక్షల కోట్లు దోచుకున్నారు.
- ఐదేళ్లలో జగన్‌రెడ్డి రూ.7.80 లక్షల కోట్లు అప్పులు చేసినా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం.
- 2022-23లో తీసుకున్న బడ్జెట్ అప్పులు రూ.67,985 కోట్లు అయితే అందులో నుంచి రాష్ట్రానికి ఆస్తులు కల్పన చేసే మూలధన వ్యయంకు చేసిన ఖర్చు కేవలం రూ.9,017 కోట్లు మాత్రమే. ఇది రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 0.55 శాతం మాత్రమే.
- 2022-23 ఆర్థిక సంవత్సరానికి శాసనసభకు చెప్పి తెచ్చిన అప్పులని సైతం బుగ్గన దాచిపెట్టారు. ఇవికాక ఏడాదికి లక్ష కోట్లకు పైగా బడ్జెటేతర అప్పులు తెచ్చారు. ఈ లెక్కన ఐదేళ్లలో రూ.5 లక్షల కోట్లు కేవలం బడ్జెటేతర అప్పులే ఉన్నాయి.
- ఆర్.బి.ఐ ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రూ.1,18,039 కోట్లు ఏం చేశారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలి.
- 2022-23 ఏడాది రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం ఆర్.బి.ఐ నుంచి తెచ్చిన తాత్కాలిక అప్పులతోనే నడిపింది. ఏడాదిలో 365 రోజుల్లో 24 రోజులు తప్ప మొత్తం ఏడాది చేబదుళ్లతోనే గడిచింది. ఓడీ 152 రోజులు తీసుకున్నారు. ఈ అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో కాగ్‌కు సైతం చెప్పలేదు.
- 2018-19లో రూ.35,467గా ఉన్న ద్రవ్యలోటు 2022-23కి రూ.52,508 కోట్లకు చేరుకుంది.
- 2018-19లో రూ.13,899గా రెవెన్యూ లోటు 2022-23 నాటికి రూ.43,487 కోట్లకు చేరుకుంది.
- రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2021-22లో 11,22,837 కోట్లు ఉండగా 2022-23 లో 13,17,728 కోట్లకు పెరిగిందని తప్పుడు లెక్కలు ప్రచురించారు. రాష్ట్రంలో

పారిశ్రామిక ప్రగతి శూన్యం. ఆర్.టి.ఐ ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో గ్రౌండ్ అయిన పరిశ్రమలు కేవలం 18. వాటి విలువ కేవలం రూ.5,710 కోట్లు. వాటి ద్వారా కల్పించబడ్డ ఉద్యోగ అవకాశాలు 9,158.
- టీడీపీ ఐదేళ్ల హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమల సంఖ్య 40,969, పెట్టుబడులు రూ.11,17,907 కోట్లు, 13,88,733 మంది ఉపాధి అవకాశాలు పొందారు.
- అసెంబ్లీకి చెప్పేదొకటి చేసేది మరొకటిలా ఐదేళ్ల పాలన సాగింది.

భువనమ్మకు వెల్లువెత్తిన సంఘీభావం

అడుగడుగునా మహిళల నీరాజనాలు

విజయవాడ పార్లమెంట్ పరిధిలోని నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాల్లో నిజం గెలవాలి పర్యటనకు వచ్చిన నారా భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు కార్యకర్తలు, మహిళలు వెల్లువలా తరలివచ్చారు. ఆయా నియోజకవర్గాల్లో అడుగుపెట్టిన సందర్భంగా ఘనస్వాగతం పలికి, నియోజకవర్గంలో పర్యటన పూర్తయ్యి వెళ్లే వరకు పార్టీ కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భువనేశ్వరి వెన్నంటి నడిచారు. నందిగామ నియోజకవర్గం కోనాయపాలెం, జగ్గయ్యపేట నియోజక వర్గం పెనుగంచిప్రోలు, గౌరవరం, బలుసుపాడు గ్రామాల్లో మహిళలు భువనేశ్వరికి నీరాజనాలు పట్టారు. పెద్దఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపారు. అమ్మా... మీతో మేమున్నామంటూ తమ అభిమానాన్ని, పార్టీపట్ల నిబద్ధతను చాటుకున్నారు. తనకు సంఘీ భావం తెలిపేందుకు వచ్చిన మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులకు భువనేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

నిజం గెలవాలి కొత్త పాట ఆవిష్కరణ

గద్దె దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన భువనేశ్వరి

నందిగామ: నారా భువనేశ్వరి చేస్తున్న నిజం గెలవాలి పర్యటనపై విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు దంపతులు ఓ కొత్త పాటను తయారు చేయించారు. ఈ పాటను నందిగామ నియోజక వర్గంలో పర్యటిస్తున్న సమయంలో భువనేశ్వరి చేతులు మీదుగా శుక్రవారం గద్దె అనురాధ ఆవిష్కరింపజేశారు. పాటను ఆవిష్కరించిన భువనేశ్వరి, ఆపాటను ఎల్ఈడీ తెరపై ప్రదర్శించేందుకు బటన్ నొక్కారు. వైసీపీ అరాచకాలు, రాష్ట్రంలో నెలకొన్న అప్రజాస్వామిక విధానాలు,చంద్రబాబు అక్రమఅరెస్టును తట్టుకో లేక మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ పరామర్శిస్తున్న విధానాన్ని ప్రతిబింబించేలా పాటను రూపొందించారు. పాట మొత్తాన్ని వీక్షించిన భువనేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు. గద్దె రామ్మోహన్ రావు, అనురాధలకు కృతజ్ఞతలు తెలిపారు. గద్దె అనురాధను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని ధన్యవాదాలు తెలిపారు.

చిన్నారులతో సరదాగా భువనమ్మ...

జగ్గయ్యపేట: నిజం గెలవాలి పర్యటనకు వెళ్లిన తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మహిళల వద్ద ఉన్న చిన్నారులను భువనేశ్వరి ప్రేమగా దగ్గరకు తీసుకున్నారు. వారితో ముచ్చటించి వారికి చాక్లెట్లు ఇచ్చారు. బాగా చదువుకోవాలని సూచించారు. తల్లుల వద్దనున్న పసిపిల్లలను అప్యాయంగా ఎత్తుకున్నారు. తమ పిల్లలను భువనేశ్వరి దగ్గరకి తీసుకుని ఎత్తుకోవడం పట్ల తల్లులు అమితానందానికి గురయ్యారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, గౌరవరం గ్రామంలో భువనేశ్వరి కాన్వాయ్ వస్తోందని వేద విద్యాపన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లల వ్యాన్‌ను పోలీసులు ఓ సందులోకి మళ్లించారు. ఆటుగా వెళ్తున్న భువనేశ్వరి ఆ స్కూల్ పిల్లలను గమనించి దిగివెళ్లి వారితో ముచ్చటించారు. స్కూలు విద్యార్థులు కూర్చున్న వ్యానులో వారితో కలిసి కూర్చున్నారు. పిల్లలందరికీ చాక్లెట్లు ఇచ్చి ఎలా చదువుతున్నారు? బాగా చదవండి..మీ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురండి అని చెప్పారు. తమ వద్దకు భువనేశ్వరి రావడంతో స్కూలు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి భువనేశ్వరికి థ్యాంక్స్ చెప్పారు.

దేవినేని కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ

- చంద్రశేఖర్ చిత్రపటానికి నివాళులు
- కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పిన వైనం

నందిగామ: మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుటుంబాన్ని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. నందిగామ నియోజకవర్గం కంచికచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దేవినేని చంద్రశేఖర్ చిత్రపటానికి శుక్రవారం భువనేశ్వరి నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ భార్య పల్లవి, కుమార్తెలు సూర్యప్రదీప్, సిరిచందన, తల్లి సీతమ్మ, సోదరుడు దేవినేని ఉమామహేశ్వరరావు, ఇతర కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. భువనేశ్వరిని చూసిన చంద్రశేఖర్ తల్లి, భార్య, కుమార్తెలు కన్నీటి పర్యంతమయ్యారు. వారిని భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రశేఖర్ అభిమానులు, మిత్రులు, పార్టీ కార్యకర్తలకు భువనేశ్వరి అభివాదం చేసి పలకరించారు.

వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో

టీడీపీ విజయం తథ్యం

కుట్రలతోనే చంద్రబాబును జైలుకు పంపారు • రాష్ట్ర భవిష్యత్తు గురించే చంద్రబాబు తపన

బాధిత కుటుంబాలను ఆదుకోవడం మా బాధ్యత

నందిగామ 'నిజం గెలవాలి' పర్యటనలో భువనేశ్వరి ఉద్ఘాటన

నందిగామ: వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో తెలుగు దేశంపార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఉద్ఘాటించారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గంలో ఆమె శుక్రవారం పర్యటించారు. గత ఏడాది స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో చందర్లపాడు మండలం, కోనాయపాలెంలో టీడీపీ కార్యకర్త వనపర్తి మల్లికార్జునరావు మృతి చెందారు. మల్లిఖార్జునురావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ... టీడీపీని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా టీడీపీ గెలుపును అడ్డుకోలేరని పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి పన్నిన కుట్రల్లో భాగంగానే చంద్రబాబుపై కేసులు పెట్టి జైలుకు పంపారని అవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక పలువురు కార్యకర్తలు మృతిచెందడం బాధాకరమన్నారు. చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించడంతో పాటు ఆదుకోవాలని జైల్లో ఉన్నప్పుడు చంద్రబాబు తనతో చెప్పారని భువనేశ్వరి అన్నారు. బిడ్డల్లాంటి కార్యకర్తలను ఆదుకోవడం తన కర్తవ్యమన్నారు. ఇందులో భాగంగానే చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను నేరుగా పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటున్నానని వివరించారు. ఇప్పటిదాకా 90 కుటుంబాలను పరామర్శించానని తెలిపారు. చంద్రబాబు ప్రజల మనిషి అని, ఆయన ధ్యాస అంతా ప్రజలు, కార్యకర్తలేనని అన్నారు. నిరంతరం కార్యకర్తల గురించి పరితపిస్తుంటారని, చంద్రబాబును కార్యకర్తల నుండి ఏ శక్తీ వేరు చేయలేదన్నారు. తమ కుటుంబం కష్టాల్లో ఉన్న ప్పుడు రాష్ట్ర ప్రజలు అండగా నిలబడి చూపిన అభిమానం ఎప్పుడూ మరువలేనిదన్నారు. తమ కుటుంబం కోసం నిలబడిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటామని భువనేశ్వరి అన్నారు.

మీకు అండగా మేముంటాం

- కుంగిపోవద్దు.. తోడుగా నిలుస్తాం

- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా

- నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో పర్యటన

నందిగామ, జగ్గయ్యపేట: కుటుంబపెద్దను కోల్పోయామని కుంగిపోవద్దు...మీకు మేమున్నాం అంటూ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో భువనేశ్వరి శుక్రవారం పర్యటించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. మొదటగా నందిగామ నియోజకవర్గంలో భువనేశ్వరి పర్యటించారు. చందర్లపాడు మండలం, కూనాయపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త వనపర్తి మల్లిఖార్జునరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. మల్లికార్జునరావు(52), గత ఏడాది సెప్టెంబర్ 13న గుండెపోటుతో మృతిచెందారు. మల్లికార్జునరావు భార్య కస్తూరి, కుమార్తెలు నాగలక్ష్మి, లక్ష్మీలను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం జగ్గయ్యపేట నియోజకవర్గంలో భువనేశ్వరి పర్యటించారు. మండల కేంద్రమైన పెసుగంచిప్రోలులో పార్టీ కార్యకర్త అలవాల గోపయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. గోపయ్య(63), గత ఏడాది అక్టోబర్ 22న గుండెపోటుతో మృతిచెందారు. గోపయ్య భార్య పుష్పమ్మ, కుమార్తె రమాదేవిలను ఓదార్చి, వారి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. గోపయ్య కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం జగ్గయ్యపేట రూరల్ మండలం, గౌరవరం గ్రామంలో పార్టీ కార్యకర్త కుక్కుల ప్రభాకరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. ప్రభాకరరావు(60), గత ఏడాది సెప్టెంబర్ 10న గుండెపోటుతో మృతిచెందారు. ప్రభాకరరావు భార్య పుష్పమ్మ, కుమారులు సురేష్, జగదీష్, ప్రదీప్ లను భువనేశ్వరి ఓదార్చారు. వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం జగ్గయ్యపేట రూరల్ మండలం, బలుసుపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త గండమాల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వెంకటేశ్వర్లు భార్య తేరోజమ్మ, కుమార్తెలు రమాదేవి, బేబిరాణి, లావణ్య, కుమారులు సురేష్, నాగరాజు, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షల చెక్కు అందించారు. పర్యటన ముగిసిన అనంతరం భువనేశ్వరి హైదరాబాద్ తిరుగుపయనమయ్యారు.

మరో మూడు భారతరత్నాలు

పీవీ, స్వామినాథన్, చరణ్‌సింగ్‌లకు దేశ అత్యున్నత పౌర పురస్కారం

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మరోసారి 'భారతరత్న' పురస్కారాలను ప్రకటించింది. దివంగత మాజీ ప్రధాన మంత్రులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్‌సింగ్,వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లను శుక్రవారం దేశ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దేశానికి వీరు అందించిన సేవలను కొనియాడారు. తాజా ప్రకటనతో ఈ ఏడాది మొత్తం ఐదుగురిని ఈ పురస్కారం వరించినట్లయింది. భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వానీ, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు కొద్ది రోజుల ముందు 'భారతరత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే.

రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు ఈదేశానికి అందించిన సేవలు అపారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో ఆయన నాయకత్వం బలమైన పునాది వేసింది. పీవీ హయాంలో ప్రపంచ మార్కెటును భారత్ ఆకర్షించింది. ఆయన పాలనలో ఆర్థిక వృద్ధికి కొత్త శకం మొదలైంది.విదేశాంగ విధానం,విద్యారంగంలో ఆయన అందించిన సహకారం.. దేశాన్ని సాంస్కృతికంగా, మేధోపరంగా సుసంపన్నం చేసిందని ప్రధాని మోదీ కొనియాడారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్, శాస్త్రవేత్త స్వామినాథన్ కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.

ఏకైక తెలుగు ప్రధాని పీవీ..

1991లోనే రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్న పీవీ.. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యతో ఆ నిర్ణయం విరమించుకోవాల్సి వచ్చింది. 1991 నుంచి 1996 వరకు భారత ప్రధానిగా ఉన్న ఆయన.. ఆ పదవి చేపట్టిన తొలి దక్షిణాది, ఏకైక తెలుగు వ్యక్తిగా ఘనత సాధించారు. నెహ్రూ-గాంధీ కుటుంబ సభ్యులు కాకుండా కాంగ్రెస్ నుంచి ప్రధానిగా ఎన్నికైన తొలి వ్యక్తి కూడా ఈయనే కావడం విశేషం. 1991లో నంద్యాల లోక్‌సభ స్థానం నుంచి ఏకంగా 5లక్షల మెజార్టీతో విజయం సాధించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. ప్రధానిగా తన హయాంలో పీవీ అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు.

హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్..

స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకే సాంబశివన్ పెద్దవైద్యులు. మెట్రిక్యులేషన్ పూర్తయిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాట లోనే మెడికల్ స్కూల్లో చేరారు. కానీ, 1943లో బెంగాల్ దారుణ క్షామాన్ని చూసిన స్వామినాథన్ చలించిపోయారు. ఆకలితో ఎవరూ చనిపోయే పరిస్థితి ఉండకూడదని తపించారు. తాను వైద్యవృత్తిని చేపట్ట బోనని కుటుంబానికి తేల్చి చెప్పి



కోయంబత్తూరులోని మద్రాసు అగ్రికల్చర్ కాలేజీలో చేరారు. ప్రిన్సిపాల్ పిలిచి 'మంచి మార్కులు వచ్చాయి. అనవసరంగా ఈ కోర్సులో ఎందుకు చేరాలనుకుంటున్నావు? అని స్వామినాథన్‌ను అడుగగా, ఆ సమయంలో అగ్రికల్చర్ కోర్సు చదవటమనేది నామోషీగా భావించేవారని, ఆ భావనను తొలగించేందుకే తాను ఇందులో చేరుతున్నా నంటూ బదులు చెప్పారట. దేశాన్ని ఆకలి నుంచి కాపా డాలన్న లక్ష్యంతో వైద్య రంగం నుంచి తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగువేశా రు. భారత్‌లో హరిత విప్లవానికి నాంది పలికారు. దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచ డంలో స్వామినాథన్ విశేష కృషిచేశారు. అధిక దిగు బడినిచ్చే వరి, గోధుమ వంగడాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. స్వామినాథన్ కృషి ఫలితంగానే ఒకప్పుడు ఆహారధాన్యాల కొరత ఎదుర్కొంటున్న దేశం ఆ తరువాత ఈ రంగంలో స్వయం సమృద్ధి సాధించింది. దీంతో ఆయనను హరిత విప్లవ పితామహుడు అని దేశం గౌరవించుకుంటోంది.

హరితం కాదు సతత హరితం

హరిత విప్లవం కారణంగా రసాయనాలు, ఎరువుల వాడకం పెరిగి భూసారం తగ్గిందనే విమర్శలనూ అంగీకరించటం స్వామినాథన్ వినమ్రతకు నిదర్శనం. "స్థానికంగా ఉండే వంగడాలను కోల్పోవద్దు. భూ సారాన్ని కాపాడుకోకుండా, నీటి యాజమాన్య పద్ధ తులు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవసాయం చేస్తే ఎదురులను సృష్టించినవారమవుతాం. హరిత విప్లవం కంటే సతత హరిత(ఎవర్గ్రీన్) విప్లవం కావాలి" అని ఆయన కోరుకున్నారు.

అవార్డుల పంట..

రామన్ మెగసేసే(1971), రాబర్ట్ బన్‌స్టీన్ వరల్డ్ సైన్స్(1986), ఎన్విరాన్మెంటల్ అచీవ్మెంట్(1991) తదితర వందకు మించి పురస్కారాలు స్వామినాథన్ పొందారు. దేశంలో అత్యున్నత పురస్కారాలైన పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ తాజాగా భారతరత్న ఆయన్ను వరించాయి. 1987లో 'వరల్డ్ ఫుడ్ ప్రైజ్ అందుకున్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ విశ్వవిద్యా లయాలు 84 గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేశాయి. 20వ శతాబ్దంలో అత్యంత ప్రభావశీల వ్యక్తుల్లో ఒకరి గా టైం మ్యాగజైన్ గుర్తించింది. 2007 నుంచి 2013 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు.

ఎంతో శోధించి, పరిశోధించి రూపొందించిన వంగడాలతో భారత్‌లో బంగారు పంటలు పండించిన స్వామినాథన్.. వయోధిక కారణాలతో చెన్నై తేనాంపేటలోని స్వగృహంలో 2023 సెప్టెంబర్ 28న తుదిశ్వాస విడిచారు.

చరణ్‌సింగ్.. ప్రధానిగా 23 రోజులు

చౌదరీ చరణ్ సింగ్.. డిసెంబర్ 23, 1903లో ఉత్తరప్రదేశ్‌లోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. మహాత్ముడి స్ఫూర్తితో స్వాతంత్ర్య సంగ్రామంలోకి అడుగుపెట్టారు. మొదట ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున చురుగ్గా వ్యవహరించిన ఆయన.. 1967లో భారతీయ క్రాంతి దళ్ పేరిట సొంతంగా పార్టీని స్థాపించారు. జనతా పార్టీ, జనతా పార్టీ (సెక్యులర్)లో పనిచేసి, 1980లో లోక్ దళ్ పేరిట మరోసారి సొంతంగా పార్టీని స్థాపించారు. 1967-68, 1970లో రెండు దఫాలు యూపీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ఎమర్జెన్సీ రోజుల్లో జైలు పాలయ్యారు. మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో హోంశాఖ బాధ్యతలు చూశారు. అలాగే ఆయన హయాంలోనే 1979 జనవరి నుంచి జులై వరకు డిప్యూటీ ప్రధాని, ఆర్థిక మంత్రి పనిచేశారు. ఆ వెంటనే 1979 జులై 28 నుంచి ఆగస్టు 20 మధ్య కేవలం 23 రోజుల పాటు దేశ ఐదో ప్రధానిగా సేవలు అందించారు. ఆ తర్వాత కొంతకాలం పాటు ఆపద్ధర్మ ప్రధానిగా వ్యవహరించారు. గ్రామాల ఆర్థిక స్థితిగతులకు హాని కలిగించే, రైతులను దోపిడీ చేసే చట్టాలకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించారు. 1980 జనవరి 14న ఆయన తుది శ్వాస విడిచారు. రైతుల కోసం చేసిన సేవలకు గానూ రాజ్ ఘాట్ లో ఆయన స్మారకానికి 'కిసాన్ ఘాట్' అని పేరు పెట్టారు. ఆయన జన్మదినాన్ని 'కిసాన్ దివస్'గా జరుపుకొంటారు. ఆయనకు ఆరుగురు సంతానం. ఆయన కుమారుడు అజిత్ సింగ్.. రాష్ట్రీయ లోక్ దళ్ వ్యవస్థాపకుడు.

15 రోజుల్లో ఐదుగురికి భారతరత్న

గత 15 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఐదుగురు ప్రముఖులను దేశ అత్యున్నత పౌరపురస్కారం భారత రత్నతో సత్కరించింది. ఈ గౌరవాన్ని అందుకుంటున్న వారిలో ఇద్దరు మాజీ ప్రధానులు, ఒక మాజీ ఉప ప్రధాని, ఒక మాజీ ముఖ్యమంత్రితో పాటు ప్రఖ్యాత వ్యవసాయ నిపుణుడు కూడా ఉన్నారు. వీరిలో నలుగురికి మరణానంతరం ఈ గౌరవం ఇస్తున్నారు. ఈ ఐదుగురి పేర్లను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు.

ఇంతకు ముందు అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం 1999లో అత్యధికంగా నలుగురు ప్రముఖులకు భారతరత్న అవార్డులను ప్రకటించింది. ఆ సంవత్సరంలో జయప్రకాష్ నారాయణ్,ఆమర్త్యసేన్,గోపీనాథ్ బోర్డోలోయ్, రవి శంకర్‌లకు భారతరత్న ప్రదానం చేశారు. ఒక సంవత్సరంలో నలుగురికి భారతరత్న అవార్డులను ప్రకటించడమే ఇప్పటి వరకూ రికార్డు. కానీ,ఇప్పుడు ఏకంగా ఐదుగురికి ప్రకటించి యావత్ దేశాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది కేంద్ర ప్రభుత్వం.

జగన్‌కు ఆ అర్హత ఉందా?

ఏం ఉద్ధరించారని బీసీలను ఓట్లడుగుతారు? జయహో బీసీ సదస్సులో ప్రత్తిపాటి సూటిప్రశ్న

చిలకలూరిపేట: వైకాపా బడ్జెట్ల పాలనలో బీసీలకు ఏం చేశారని ఆ వర్గాలు మళ్లీ జగన్‌కు ఓటేయాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్ బోన్ వర్గాలని చెప్పుకున్నది.. వారి వెన్ను విరిచినందుకా? అని నిలదీశారు. 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీసీ వర్గాల్లోని 74మంది నాయకుల్ని క్రూరంగా నరికి చంపారని, అలాంటి పార్టీకి బీసీలు ఎలా ఓట్లేస్తారని నిలదీశారు. వైసీపీ పాలనలో 5వేల మంది బీసీలపై దాడులు, అక్రమ కేసులు పెట్టారని అంటూ, బీసీ వర్గాల ఉనికికే ప్రమాదం తెచ్చిన పార్టీకి ఎలా ఓట్లేస్తారన్నారు. వైకాపాకు బీసీలు ఎందుకు ఓటు వేయాలో ఒక్క కారణం చెప్పగలరా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంతో ఆత్మగౌరవంతో, అన్నింటా అవకాశాలతో తలెత్తుకుని బతకిన వెనకబడిన వర్గాలవారిని అన్ని విధాలుగా మోసం చేసి రోడ్డున పడేసిన దుర్మార్గుడు జగన్ అని దుయ్యబట్టారు. చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జయహో బీసీ సదస్సు నిర్వహించారు. సదస్సులో మాజీమంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, మాజీ సీఎం చంద్రబాబు బీసీలకు అధిక ప్రాధాన్యం కల్పించారని గుర్తుచేశారు. తెదేపా అధికారంలోకి వచ్చిన 1983 తర్వాతే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు తెదేపా రాజకీయ ప్రాధాన్యం, ఆర్థిక వెసులుబాటు కల్పించిందన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి గడిచిన ఐదేళ్లలో 56 బీసీ కార్పొరేషన్లు అంటూ ప్రచార ఆర్భాటం చేసిన వైకాపా వాటికి పైసా విదల్చక పోగా బీసీ సబ్‌ప్లాన్‌కు చెందిన దాదాపు రూ.75 కోట్లు నిధులు దారి మళ్లించడం వారి కుటిలనీతికి నిదర్శమన్నారు. ఇప్పుడు టిక్కెట్ల కేటాయింపుల్లో కూడా జగన్ అత్యధికంగా అన్యాయం చేస్తోంది బీసీలకేనని ప్రత్తిపాటి అన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా బీసీలంతా ఈసారి తమ రాజకీయ అవకాశాల పుట్టినిల్లు తెలుగుదేశంతో కలసి నడవాలని కృతనిశ్చయంతో ఉన్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ ఢిల్లీకి ఎందుకు జగన్‌రెడ్డి?

తెదేపా - బీజేపీ పొత్తును అడ్డుకోవడానికా?

- ఐదేళ్ల నిద్ర తరువాత రాష్ట్ర ప్రయోజనాలు గుర్తొచ్చాయా?
- రాష్ట్రంలో ప్రజల మూడ్ పూర్తిగా జగన్‌కు వ్యతిరేకం
- నైరాశ్యంతో హడావిడిగా ఢిల్లీకి జగన్‌రెడ్డి
- ధ్వజమెత్తిన టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు

అమరావతి: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆకస్మికంగా ఢిల్లీ పర్యటన పెట్టుకున్న ముఖ్య ఉద్దేశ్యమేమిటని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. శుక్రవారంనాడు పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన పత్రికా సమావేశంలో ముఖ్యమంత్రికి పలు ప్రశ్నలు సంధించారు.

బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేనుబలోపేతం చేయడానికి బీజేపీ అగ్ర నాయకత్వం ఆ సంకీర్ణాన్ని గతంలో వదలి వెళ్లిన పార్టీలను తిరిగి ఆహ్వానిస్తూ పలు పార్టీల నాయకులతో చర్చిస్తున్నదని.. అందులో భాగంగానే తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా బుధవారంనాడు చర్చలుజరిపారని ఉమా అన్నారు. చంద్రబాబు ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన గురువారం నాడే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి హడావిడిగా ఢిల్లీ వెళ్లారని, ఇందులోని ఆంతర్యమేమిటో వెల్లడించాలని ఆయన డిమాండ్‌చేశారు. "ఎట్టి పరిస్థితుల్లో తెలుగు దేశంతో పొత్తు పెట్టుకోవద్దని బీజేపీ అగ్రనాయకత్వాన్ని కోరడానికా"అని బొండా సూటిగా ప్రశ్నించారు.

తెదేపా-బీజేపీ పొత్తుపై చర్చలు ముగిసిన తరువాత తీసుకునే నిర్ణయాన్ని ప్రజలకు వివరంగా వెల్లడిస్తామని, జగన్‌రెడ్డిలాగ లోపాయికారి ఒప్పందాలు పెట్టుకునే నైజం చంద్రబాబుది కాదని బొండా స్పష్టం చేశారు. కేంద్రంతో నిరంతరం పలు విషయాలపై పోరాడుతున్నామని తరచుగా చెప్పే జగన్‌రెడ్డి తలుపులు మూసిన గదుల్లో నడుచుకునే తీరు ప్రజలకు తెలుసని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ప్రజల మూడ్ జగన్‌రెడ్డికి పూర్తిగా వ్యతిరేకంగా మారిందని.. తాజాగా గురువారంనాడు విడుదలైన ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే తెలుగుదేశం ఒంటరిగా పోటీ చేసినా గెలుస్తుందని వెల్లడించడంతో కలవరపడిన జగన్‌రెడ్డి నైరాశ్యంతో హడావిడిగా ఢిల్లీకి పరిగెత్తారని బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.

ఐదేళ్లుగా నిద్రపోయారా?

రాష్ట్రానికి రావాల్సిన నిధుల సాధన కోసం ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లారని ప్రభుత్వ సలహాదారు సజ్జల వివరణ ఇచ్చిన నేపథ్యంలో.. 4 సంవత్సరాల 10నెలలు నిద్రపోయి ఎన్నికల తరుణంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తున్నామంటే నమ్మటానికి ప్రజలు పిచ్చివాళ్లు కాదని బొండా అన్నారు. భారీ గెలుపునిస్తే కేంద్రం మెడలువంచి రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధిస్తామని దాంబికాలు పలికిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఏం

సాధించాడని ఆయన నిలదీశారు. ఈ ఐదేళ్లుగా రాష్ట్రానికి కనీసం ఒక చిల్లర దుకాణం కూడా సాధించ లేని ముఖ్యమంత్రి అవసాన దశలో ఏం సాధించగలరని ఎద్దేవా చేశారు.

గత ఎన్నికల్లో ప్రజలు భారీ మద్దతిచ్చినా ఈ ఐదేళ్లుగా రాష్ట్రానికి ఒక్క ప్రయోజనం చేకూర్చలేదని, పార్లమెంట్‌లో వైసీపీకి ఉన్న సంఖ్యా బలాన్ని స్వీయ ప్రయోజనాల కోసం, తనపై నమోదైన పలు కేసుల నుండి రక్షించుకునేందుకు,బాబాయి హత్యకేసులో తన కుటుంబం ఇరుక్కోకుండా చూసుకునేందుకు, సోదరుడు అవినాష్‌రెడ్డి అరెస్టుకాకుండా చూసేందుకు మాత్రమే దుర్వినియోగం చేసి రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తీవ్ర హాని కలిగించాడని బొండా ఆగ్రహం వెలిబుచ్చారు.

జగన్ ఖేల్ ఖతమ్-దుకాన్ బంద్

రాష్ట్రంలో ప్రజల మూడ్ పూర్తిగా రివర్స్ అయిందని, ఈ మేరకు పలు సంస్థలు చేపట్టిన సర్వేలు వెల్లడిస్తూ వచ్చాయని, తాజాగా ఇండియా టుడే – సీ ఓటర్ సర్వే రానున్న ఎన్నికల్లో టీడీపీ 45శాతం ఓట్లతో 17 లోక్‌సభ స్థానాలు గెలుచుకుంటుందని వెల్లడించడంతో ఈ జగన్ వ్యతిరేక ట్రెండ్ నిర్ధారణ అయిందని బొండా అన్నారు. ఇప్పటికే టీడీపీ, జనసేనల మధ్య పొత్తు కుదిరిందని, జనసేనకు ఉన్న దాదాపు 15శాతం ఓట్లతో ఈ కూటమి రానున్న ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తుందని, దీంతో 'జగన్ ఖేల్ ఖతమ్-దుకాన్ బంద్' అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఇండియా టుడే విడుదలచేసిన సర్వే ఫలితాల విశ్వసనీయతను వైసీపీ ప్రశ్నించిందని, అదే సంస్థ 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుందని వెల్లడించిందని గుర్తు చేస్తూ, తమకు అనుకూలంగా వస్తే ఒప్పు-వ్యతిరేకంగా వస్తే తప్పు అన్న రీతిలో అధికారపార్టీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బొండా వ్యాఖ్యానించారు.

గురువారంనాడు వెల్లడైన ఇండియా టుడే సర్వే ఫలితాలను తక్కువ చేసి చూపడానికి అదే రోజున వైసీపీ మీడియా టీమ్ 'రిపబ్లిక్ సర్వే' పేరుతో ఒక ఫేక్ సర్వేను విడుదల చేసి అధికార పార్టీకి 132 అసెంబ్లీ స్థానాలు వస్తాయంటూ దుష్ప్రచారానికి పాల్పడిందని, అయితే ఒక గంట లోపలే జాతీయ ఆంగ్ల టీవీ ఛానల్ 'రిపబ్లిక్ టీవీ' రాష్ట్రంలో తామెలాంటి సర్వే చేయలేదని స్పష్టం చేసిందని ఆధారాలతో సహా బొండా చూపారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిది, వైసీపీ నేతలవి ఫేక్ బ్రతుకులని, తమ ఫేక్ ప్రచారాలతో తెదేపా విజయాన్ని అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు.

అనుకూల అధికారిని సీఈఓ ఆఫీసులో చొప్పించిన వైసీపీ

- తక్షణం అక్కడనుంచి మార్చేయాలి
- ఓటర్ల జాబితాలో పలు అవకతవకలు
- ఈవీఎంలు భద్రపరిచేది వైసీపీ నేతల కాలేజీల్లోనా
- దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి టీడీపీ నేత షరీఫ్ లేఖలు

అమరావతి: వైసీపీకి అనుకూలంగా పనిచేసే అధికారిని ఎన్నికల సమయంలో దొడ్డిదారిలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలోకి బదిలీ చేయటంపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే విధంగా ఓటర్ల తుది జాబితాలో అనేక అవకతవకలు కనిపిస్తున్నాయన్నారు. మృతుల ఓట్లు కొనసాగుతున్నాయన్నారు. డబుల్ఎంట్రీలు, దొంగ ఓట్లు పెద్దసంఖ్యలో ఉన్నాయన్నారు. శాశ్వతంగా వలస వెళ్లినవారి ఓట్లు తొలగించలేదన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కు వేరువేరుగా ఐదు లేఖలను షరీఫ్ రాశారు.

గుంటూరు జిల్లా, మంగళగిరి మండల తహసిల్దార్ జీవీ రామప్రసాద్‌ను సీఈఓ ఆఫీస్‌లో పనిచేసేలా ఏపీ టూరిజం అథారిటీలో డిప్యూటేషన్‌పై బదిలీ చేశారని లేఖలో తెలిపారు. 2019 ఎన్నికల సమయంలో రామప్రసాద్ తహసిల్దార్‌గా ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాలు చూశారు. ఆ సమయంలో వైసీపీకి అనుకూలంగా పనిచేసి ఎన్నికల నియమావళిని రామప్రసాద్ యథేచ్ఛగా ఉల్లంఘించారు. స్థానిక మంగళగిరి టీడీపీ నాయకులు, కార్యకర్తలు రామప్రసాద్ వ్యవహార శైలిపై నాడు అభ్యంతరాలు సైతం తెలియజేశారు. సి.ఆర్.డీ.ఏ పరిధిలోని అమరావతి రైతులపై అక్రమ కేసులు పెట్టడంలో రామప్రసాద్ కీలకంగా వ్యవహరించారు.ఇటువంటి నేపథ్యం ఉన్నవ్యక్తిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో పనిచేసేందుకు నియమించడం దుర్మార్గం. కావున రామప్రసాద్ డిప్యూటేషన్ వెంటనే రద్దు చేసి ఎన్నికల విధుల నుంచి తప్పించాలని షరీఫ్ కోరారు.

ఓటర్ల జాబితాల్లో తప్పులు

ఓటర్ల తుది జాబితాలో ఇప్పటికీ అనేక అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చంద్రగిరిలోని కాపమ్మ గుడి వీధి, తిరుపతి, తిరుపతి అర్బన్ ప్రమీల స్ట్రీట్స్ వీధి, తిరుపతి రూరల్ బాలకృష్ణాపురం, సేరూరు రిక్షా కాలనీ, తిరుపతి ఇస్కాన్ రోడ్డు, చినగొట్టిగళ్లు ఫాతిమా నగర్, తిరుపతి అర్బన్ సాయికృష్ణా రెసిడెన్సీ కాలనీ, ముత్యాలరెడ్డి పల్లె, తిరుపతి రూరల్ అవిలాలలోని అనేక బూత్‌లలో అవకతవకలు ఉన్నాయి. పుంగనూరు అసెంబ్లీలోని పుంగనూరు మండలం, నగరి నియోజకవర్గం పుత్తూరు మండలంలో సైతం స్థానికులు కానివారికి ఓట్లు కల్పించారు. విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు నియోజకవర్గాలలోని అనేక బూత్‌లలో చనిపోయిన వారికి ఓట్లు ఉన్నాయి. డబుల్ ఎంట్రీలు సైతం పెద్దసంఖ్యలోనే ఉన్నాయి. చిలకలూరిపేట, నరసారావు పేటలలోని అనేక బూత్‌లలో సైతం ఓటర్ల జాబితాల్లో తప్పులు దొర్లాయి.

స్థానికులు కానివారికి ఓట్లు

నగరి అసెంబ్లీలోని చౌటూరు గ్రామ బిఎల్ఓ తేజశ్విని 19 మంది స్థానికులు కాని మహిళలకు ఓట్లు చేర్పించారు. దీనిపై చిత్తూరు జిల్లా టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి పిర్యాదు కూడా చేశారు. 19 మంది స్థానికేతర మహిళల జాబితాను లేఖకు జతచేశారు.అనర్హులైన 19మంది మహిళల ఓట్లు తొలగించేలా చిత్తూరు జిల్లా కలెక్టరుకు, నగరి ఆర్డీవోకు, పుత్తూరు కమిషనర్‌కు, తహసిల్దార్‌కు ఆదేశాలు జారీ చేయాలని షరీఫ్ కోరారు.

వైసీపీ నాయకుల కాలేజీల్లో ఈవీఎంలా?

2024 సాధారణ ఎన్నికల్లో పోలింగ్‌కు ఉపయోగించిన నంద్యాల పార్లమెంటుకు చెందిన 7 నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరచడానికి పాణ్యంకు దగ్గరలోని శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీ, ఆర్.జీ.ఎం ఇంజనీరింగ్ కాలేజీలను ఎంపికచేశారు. పైరెండు కాలేజీల యాజమానులు నంద్యాల జిల్లాకు వైకాపా నాయకులే. శాంతిరామ్ కాలేజీ యజమాని అధికార పార్టీ వైసీపీ తరపున నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం

నుంచి పోటీ చేస్తున్నారు. పై రెండు కాలేజీలను టీడీపీ నాయకుల బృందం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించింది. కావునపై రెండు కాలేజీల్లో ఈవీఎంలను భద్రపరచాలనే నిర్ణయం వెనక్కు తీసుకుని వేరే చోట్లకు మార్చు చేయాలి. వేరే చోట్లకు మార్చుచేసే సమయంలో జిల్లాలోని సున్నితమైన రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని షరీఫ్ విజ్ఞప్తి చేశారు.

ఆశా వర్కర్ల ఆందోళనపై ఉక్కుపాదం దుర్మార్గం

- జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం
- తెలుగుమహిళ నాయకురాలు శిరిగిరిదీ రాజ్యలక్ష్మి విమర్శ

అమరావతి: ఉద్యోగాల భద్రత, జీతాల పెంపు డిమాండ్‌తో ఆశా కార్యకర్తలు చేపట్టిన "ఛలో విజయవాడ" కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయడం దుర్మార్గపు చర్య అని పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి విమర్శించారు. ఆశాలను అదుపులోకి తీసుకునే సమయంలో మహిళా పోలీసులే కాకుండా మగ పోలీసులు కూడా వారి మీద దాడికి పాల్పడి దుశ్శాసన పర్వానికి తెరతీశారని ఒక ప్రకటనలో రాజ్యలక్ష్మి తప్పుబట్టారు. సమాజం ఎటు పోతోంది, జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మహిళలకు ఏం రక్షణ కల్పిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ఆశాలు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించేందుకు వెళ్తుంటేవారిని ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. ప్రతిఘటించిన ఆశాల దుస్తులు చించి, కింద పడేసి, చిత్రహింసలు పెట్టారు. రక్తం కారుతూ స్పృహ తప్పి పడిపోయినా కనికరించకుండా బలవంతంగా పోలీసు వాహనాల్లోకి కుక్కి స్టేషన్ కి తరలించారంటే జగన్ పరిపాలన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలి. శాంతియుత ర్యాలీచేసేందుకు వెళ్తున్నవారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం ఎంత వరకు సమంజసం. ఇది జగన్‌రెడ్డి నియంతృత్వ పాలనకు పరాకాష్ఠ. ఆశాలు మహిళలే కదా అన్న చిన్నచూపుతో వారిని అవమానించిన జగన్‌రెడ్డి తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని గుర్తించుకోవాలి. జగన్ దాష్టీకాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తీవ్రంగా హెచ్చరించారు.

ఎన్నికల ముందు బీసీ కులగణన ఎవరిని మోసగించేందుకు?

- బీసీలను వంచించేందుకే వాలంటీర్లతో బీసీ కులగణన
- కులగణన పేరుతో ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరణ
- ఎన్నికల వేళ భయపెట్టి లబ్ధిపొందాలన్నదే జగన్ కపట ఆలోచన
- వాలంటీర్లు అనుసరిస్తున్న ప్రక్రియకు విశ్వసనీయత, చట్టబద్ధత ఉంటాయా?
- జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డ కొల్లు రవీంద్ర

అమరావతి: బలహీనవర్గాలను మరోసారి మోసగించేందుకు జగన్‌రెడ్డి కొత్త కుయుక్తులు పన్నుతున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. నాలుగున్నరేళ్లు అధికారంలో ఉండి ఏనాడూ బీసీ కులగణన గురించి పట్టించుకోకుండా, బీసీలతో దారుణంగా ప్రవర్తించిన ముఖ్యమంత్రి నేడు ఎన్నికల ముంగిట బీసీ కులగణన చేయించడానికి సిద్ధమవ్వడం పలు అనుమానాలు కలిగిస్తోందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీసీ కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేసి, ఆ ప్రతిపాదనను కేంద్రప్రభుత్వానికి పంపారని చెప్పారు. బీసీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి, మొత్తం బడ్జెట్లో 26శాతం నిధులు బీసీల సంక్షేమానికి వెచ్చించాలని కోరారన్నారు. ఎస్సీఎస్టీలకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసినట్టే, బీసీలకు కూడా సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి, దానికి చట్టబద్ధత కల్పించాలని కూడా అప్పుడు చంద్రబాబు కేంద్రప్రభుత్వాన్ని కోరారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగప్రతిపత్తి కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని చంద్రబాబు కోరారు. అనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసిన విజ్ఞప్తులపై కేంద్రం స్పందించి, బీసీ కులగణనపై పరిశీలన చేస్తామని చెప్పింది. కేంద్రప్రభుత్వంలోని మంత్రులతో పాటు, వివిధ పార్టీల జాతీయ నాయకులు లాలూ ప్రసాద్ యాదవ్, అఖిలేశ్ యాదవ్, మాయావతి వంటివారు స్పందించారు. దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలని గట్టిగా చెప్పారు. ఆ సమయంలో ప్రతిపక్షనేతగా ఉన్న జగన్‌రెడ్డి మాత్రం ఒక్కమాట కూడా మాట్లాడలేదు. కనీసం బీసీ కులగణనపై తన అభిప్రాయం వెల్లడిస్తూ ఆనాడు కేంద్రప్రభుత్వానికి లేఖ కూడా రాయలేదని కొల్లు తప్పుబట్టారు.

ప్రధానకి కనీసం వినతిపత్రం కూడా ఇవ్వలేదు

జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎప్పుడూ బీసీ కులగణన, వారికి అందించాల్సిన సాయంపై గతంలో చంద్రబాబు చేసిన ప్రతిపాదనలపై ఏనాడూ కేంద్రంతో మాట్లాడింది లేదు. 5ఏళ్లలో ఎప్పుడూ పార్లమెంట్లో తన పార్టీ ఎంపీలతో బీసీల కులగణన గురించి జగన్‌రెడ్డి మాట్లాడించింది లేదు. ముఖ్యమంత్రి హోదాలో ఏనాడూ కనీసం ప్రధానమంత్రికి ఒక వినతిపత్రం కూడా ఇచ్చిందిలేదని కొల్లు తెలిపారు.

కేవలం కంటితుడుపు చర్య

ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు బీసీ కులగణన గురించి పట్టించుకోని జగన్‌రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక నాలుగున్నరేళ్లపాటు ఆఊసే ఎత్తని జగన్‌రెడ్డి, ఇప్పుడు హడావుడిగా జీవోలు ఇచ్చి రాష్ట్రంలో కులగణన చేపట్టడం కేవలం కంటి తుడుపు చర్యగానే భావించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో చేయించాల్సిన కులగణను తన పార్టీ కార్యకర్తలైన వాలంటీర్లతో చేయిందం చూస్తేనే జగన్‌రెడ్డి కులగణనపై ఎంత చిత్తశుద్ధితో ఉన్నాడో అర్థమవుతోంది. కులగణన పేరుతో ప్రజల వ్యక్తిగత వివరాలు వాలంటీర్లు ఎందుకు సేకరిస్తున్నారో ముఖ్యమంత్రి చెప్పాలి. ఆఖరికి ప్రజల వేలిముద్రలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, రేషన్‌కార్డు నంబర్.. ఇంటినంబర్లు, మరుగుదొడ్ల సమాచారం సైతం ఎందుకు సేకరిస్తున్నారు. ఆఖరికి ఏ పార్టీకి ఓటేస్తారనే ప్రశ్నలు ఎందుకు వేస్తున్నారు? ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం తన చేతిలో పెట్టుకొని రేపు ఎన్నికలవేళ వారిని బ్లాక్‌మెయిల్ చేయాలన్నదే జగన్‌రెడ్డి ఆలోచన. జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకునే వాలంటీర్లు ఇప్పటికే ప్రజలకు తెలియకుండా వారిఆస్తులు, పొలాలు కాజేసే స్థితికి వచ్చారు. వేలిముద్రలు తీసుకొని బ్యాంకుల్లోని సొమ్ముని కాజేశారనే వార్తలు ఎన్నోచూశాం. ఇలాంటి పనులు ఎన్నిచేసినా జగన్ రెడ్డి వాలంటీర్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కొల్లు విమర్శించారు.

విశ్వసనీయత లేదు

వాలంటీర్లతో జగన్‌రెడ్డి చేయిస్తున్న బీసీ కులగణనపై టీడీపీకి విశ్వాసం లేదు. కేవలం బలహీనవర్గాలను

మోసగించడానికే జగన్‌రెడ్డి మొక్కుబడిగా రాష్ట్రంలో కులగణన చేయిస్తున్నాడు. కులగణన ముసుగులో బీసీలను భయపెట్టి, వారిఓట్లు దండుకోవడానికి వాలంటీర్ వ్యవస్థను, సొంతపార్టీ నేతల్ని వాడుకోవాలని చూస్తున్నాడు. వైసీపీప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ కులగణన చేయడంలేదని కొల్లు తప్పుబట్టారు.

కేంద్రం కూడా దృష్టిపెట్టాలి

కేంద్రప్రభుత్వం తక్షణమే బీసీ కులగణనపై దృష్టి పెట్టాలని కోరుతున్నాం. కాకా కాలేల్కర్ కమిషన్ బీసీ కులగణన జరగాలని 1961లోనే చెప్పింది. తర్వాత 1978లో ఏర్పడిన మండల కమిషన్ కూడా బీసీల కులగణన చేస్తేనే, వెనుకబడిన వర్గాలకు సరైన అభివృద్ధి, సంక్షేమం అందించడం సాధ్యమవుతుందని తేల్చింది. 2018, ఆగస్ట్ 31న నాటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కేంద్రప్రభుత్వ కమిటీ బీసీ కులగణన చేపట్టాలని నిర్ణయించింది. 2019లో ఆ దిశగా కేంద్రప్రభుత్వం జస్టిస్ రోహిణి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటుచేసింది. వీటన్నింటిపై కేంద్రప్రభుత్వం దృష్టిపెట్టి, వెనుకబడిన వర్గాలకు ఎలా న్యాయంచేయాలో ఆలోచించాలని కొల్లు విజ్ఞప్తిచేశారు.

విశ్వసనీయత, చట్టబద్ధత ఉంటాయా?

మొన్నటికి మొన్న బీహార్ ప్రభుత్వం బీసీ కులగణనపై చేపట్టిన సర్వే లోపభూయిష్టంగా ఉందని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఇవన్నీ తెలిసి కూడా జగన్‌రెడ్డి బీసీలను నమ్మించి మోసగించాలనే మరో సారి తూతూ మంత్రంగా కులగణనకు శ్రీకారం చుట్టాడు. వాలంటీర్లతో చేయించే కులగణనకు చట్టబద్ధత, విశ్వసనీయత ఉంటాయా అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం. కేవలం 60రోజుల్లో మొత్తం కులగణన చేయడం.. ఆవివరాలు సరిగా ఉన్నాయోలేదో పరిశీలించాక.. మొత్తం ముగ్రించి అందుబాటులో ఉంచాలి. ఆ పనులన్నీ ఎప్పటికి పూర్తవుతాయో తెలియదు. ఇంత సమయంలో పూర్తి చేస్తామని, కచ్చితంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చే స్థితిలో జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం లేదు. బీసీ కార్పొరేషన్లు నియమించి బీసీలను ఉద్ధరించానని చెప్పినట్లే ఉంటుంది... ఇప్పుడు జగన్ చేయిస్తున్న బీసీ కులగణన కూడా! ఆఖరికి బీసీల సంక్షేమానికి, వారి అభివృద్ధికి కేంద్రప్రభుత్వం కేటాయించిన నిధులకుతోడు, రాష్ట్రప్రభుత్వ వాటాగా కేటాయించాల్సిన నిధులు కూడా జగన్‌రెడ్డి ఇవ్వక పోవడంతో కేంద్రపథకాలు రాష్ట్రంలోని బీసీలకు అందకుండా పోయింది నిజం కాదా? స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34శాతం రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించింది ఈ ముఖ్యమంత్రి కాదా?స్థానిక సంస్థల్లో బీసీ లకు రాజ్యాంగపరంగా దక్కాల్సిన 16వేలకు పైగా పదవుల్ని వారికి దక్కకుండా చేసింది ఈ జగన్‌రెడ్డి కాదా? బీసీ విద్యార్థులకు టెస్ట్ అవైలబుల్ స్కూళ్లు లేకుండా చేసింది ఈ పెద్ద మనిషి కాదా? బీసీ యువతకు విదేశీవిద్య పథకం లేకుండాచేసింది ఈయనకాదా అనికొల్లు ప్రశ్నించారు.

బీసీలకు న్యాయం చేస్తాం

తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం రాగానే బీసీ కులగణనపై దృష్టి పెడుతుంది.పకడ్బందీగా, కచ్చితత్వంతో కూడిన సమాచారంతో కులగణన పూర్తిచేస్తుంది.కేంద్రప్రభుత్వం నుంచి న్యాయంగా బీసీలకు రావాల్సిన అన్ని పథకాలు వచ్చేలా చేస్తుంది. కులగణన పేరుతో జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు చెబుతున్న మాయమాటలు నమ్మవద్దని బీసీ సోదరుల్ని కోరుతున్నాను. సొంతపార్టీ నేతలు, ఆఖరికి మంత్రులుగా ఉన్నవారే జగన్ రెడ్డిని నమ్మడంలేదనే విషయం బీసీలు తెలుసుకోవాలి. బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేసేది..ఎప్పటికైనా వారిని ఆదుకునేది చంద్రబాబేనని బీసీలు గ్రహించాలి. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపై నిలిచి, వారిసత్తా ఏమిటో జగన్‌రెడ్డికి చూపించాలని కొల్లు పిలుపు ఇచ్చారు.

తిరిగి అధికారంలోకి రావాలనే..

జాతీయ సర్వేలు, రాష్ట్ర ప్రజలు, జరుగుతున్న పరిణామాలు టీడీపీ-జనసేన కూటమి వైపు మొగ్గడంతో మరలా ఏదోరకంగా అధికారంలోకి రావాలని జగన్‌రెడ్డి విశ్వప్రయత్నం చేస్తున్నాడు.ఆ క్రమంలోనే మరలా ఢిల్లీ వెళ్లి కేంద్రపెద్దల చుట్టూ తిరుగుతున్నాడు. సీట్ల కేటాయింపులో టీడీపీ-జనసేన పార్టీల తొలిప్రాధాన్యత బీసీలకే ఉంటుందని రవీంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు.

వైసీపీ పాలన దళితులకు తీరని నష్టం

మండిపడ్డ భీమవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తోట సీతారామలక్ష్మి

భీమవరం (దైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులకు తీరని నష్టం జరిగిందని, ముఖ్యంగా రక్షణ లేకుండా పోయిందని మాజీ ఎంపీ, భీమవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తోట సీతారామలక్ష్మి వ్యాఖ్యానించారు. శుక్రవారం భీమవరం పట్టణం గునుపూడి 11వ వార్డుకు చెందిన పలువురు దళిత సోదరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి సీతారామలక్ష్మి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీల అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేసిందని, దళితుల్ని లోక్ సభ అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టిన ఘనత టీడీపీదేనన్నారు. టీడీపీ హయాంలో దళిత వాడలను పెద్దఎత్తు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు

దారి మళ్ళించి దళితులకు ద్రోహం చేశారని అన్నారు. టీడీపీ హయాంలో దళితుల అభ్యున్నతి కోసం తీసుకొచ్చిన 27 పథకాలను జగన్ రెడ్డి రద్దు చేసి దళితుల్ని మోసం చేశారని అన్నారు. నా ఎస్సీ, నా ఎస్టీ అంటూనే తీరని ద్రోహం చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మైలాబత్తుల బాజాక్ బాబు, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బండి రాజేష్, భీమవరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఇండుకూరి సుబ్రహ్మణ్యరాజు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపు వెంకన్న కొరు, పృథ్వీశంకర్ ,వీరవాసరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, భీమవరం మండల తెలుగు యువత అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి, భీమవరం నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కాసాని రామాంజనేయులు, జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి చల్లబోయిన గోవింద్, నాయిబ్రాహ్మణ సాధికార సమితి జిల్లా కన్వీనర్ మల్లువలస రాము, టీడీపీ నాయకులు పాల రామకృష్ణ, మరపట్ల శ్యాంబాబు, ఉప్పులూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దొంగలు, దోపిడీదారులను సాగనంపాలి !

మనం బాధితులమా, భాగస్వాములమా అని తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. జగన్ దోపిడీ, అరాచకాల్లో భాగస్వాములం కాకూడదు. 'దొంగలను-దోపిడీదారులను ఎన్నుకునే ప్రజలు బాధితులు కాదు.. భాగస్వాములు అవుతారు'- జార్జ్ ఓర్ వెల్.ఏ పనిలో ఎవరు అర్హులో వారినే ఎన్నుకోవాలి. నేరచరితులను, అనుభవం లేనివారిని, అవినీతి పరులను తాయిలాలకు ఆశపడి, అబద్ధాలను నమ్మి ఎన్నుకొంటే పరిపాలన ఇలా కాకుండా ఎలా వుంటుంది? కారాగారాల్లో వుండాల్సిన వారిని అధికార పీఠాలు ఎక్కించిన ప్రజలు రాష్ట్రం సర్వనాశనానికి బాధ్యులు అవుతారు. మార్కెట్‌కి వెళ్ళి నాలుగు షాపులు తిరిగి నాణ్యమైన వస్తువు కొంటున్న ప్రజలకు ఐదేళ్లు తమని కండికి రెప్పలా పరిపాలించే సమర్థులను ఎన్నుకోవాలి కదా. వేపగింజను నాడిన దోట బంగిన పళ్లి మామిడి చెట్టు ఎలా మొలుస్తుంది? జగన్ వస్తే ఏదో చేస్తాడన్న అత్యాశకు రాష్ట్రం బలైపోయింది. ఇప్పుడు విలపించి ప్రయోజనం ఏమిటి? అభివృద్ధిని అడ్డుకుంటాడని, అమరావతిపై అక్కసు వెళ్ల గక్కుతాడని, పోలవరాన్ని మింగేస్తాడని ప్రజలు గుర్తించలేదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు చేసుకొంటున్న తరుణంలో ఎన్నికలు వచ్చాయి. ప్రజలు అవకాశవాదులకు, అసమర్థులకు పట్టం కట్టారు. ప్రజల పేరు చెప్పి స్వార్థ ప్రయోజనాల కోసం అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రాంతాలు, కులాల మధ్య విష బీజాలు నాటారు. మళ్ళీ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చెయ్యడానికి పూనుకున్నారు. ఈసారైనా ప్రజలు చైతన్యంతో ఆలోచించి విచ్ఛిన్న రాజకీయాలకు అడ్డుకట్టవేయాల్సిన సమయం ఆసన్నమైంది.

చట్టాలు అతిక్రమిస్తున్న వారే శాసన నిర్మాతలు కావడంతో మొత్తం పౌర సమాజం ప్రమాదంలో పడింది. ప్రజలు మేలుకోకపోతే భవిష్యత్ అంధకారం కానుంది. రాష్ట్రంలో అరాచకం, అవినీతి, వికృత రూపాలు దాల్చాయి. అధిక ధరలు, మోయలేని పన్నులు, చార్జీల భారం మోపారు. ఈ క్రమంలో ప్రజలు భాగస్వాములై తమకు వచ్చే తాయిలాల కోసం అర్రులు చాస్తే ఆ దేవుడు కూడా కాపాడలేరు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుంది, ఏ దిశగా రాష్ట్రం పయనిస్తోంది అన్నది ఆలోచించడం లేదు. జగన్ రెడ్డి తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సమాజాన్ని రెండుగా చీల్చారు. న్యాయానికి-అన్యాయానికి, ధర్మానికి-అధర్మానికి, మంచికి- చెడుకు జరుగుతున్న యుద్ధంలో సమాజం రెండుగా చీలి ఒకవర్గం అన్యాయం, అధర్మం, చెడువైపు నిలబడి ప్రజాస్వామ్యాన్ని గేలి చేస్తున్నారు. న్యాయస్థానాలు ఇస్తున్నటువంటి తీర్పులను అమలుచేయకుండా తన ఇష్టానుసారంగా, నియంతృత్వ, ధిక్కార ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పౌరహక్కులు, ప్రాథమిక హక్కులని హరించివేస్తున్నారని తెగ బాధపడిపోతున్నాం. అసలు జీవించే హక్కునే కాలరాస్తున్నారు. జగన్ రెడ్డి తన ఉన్మాద చర్యలతో అన్ని ప్రజా ఉద్యమాలను కర్కశంగా అణచివేశారు.

మన్నవ సుబ్బరావు

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అధికార ఫలాలు భోంచేస్తున్న జగన్ దురాగతం నిచ్చెష్ట పరుస్తుంది. స్వచ్ఛందంగా సామాజిక సేవ చేసే రంగం రాజకీయరంగం. దాన్ని కాస్తా లాభసాటి వ్యాపారంగా మార్చేశారు. అక్రమార్జులకు, అవినీతిపరులకు నెలవుగా మారింది. అన్ని వ్యవస్థల్లో పతనమవుతున్న విలువలకు, కనుమరుగవుతున్న ప్రజాస్వామ్యానికి ప్రస్తుత సమాజం అద్దం పడుతోంది. మూడు రాజధానులు అని ప్రకటించి ప్రాంతాల మధ్య అగ్గి రాజేసి ఆ మంటల్లో రాష్ట్రం తగలబడుతుంటే జగన్ రెడ్డి చలి కాచుకోవాలని చూశారు. కానీ ఆ మంటల్లోనే వైసీపీ కూడా అహుతి కాబోతుందన్న సత్యాన్ని గ్రహించలేకపోతున్నాడు. జగన్ విశ్వరూపాన్ని, నిజస్వరూపాన్ని ప్రజలు ఆలస్యంగానైనా గుర్తించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తప్ప రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడా కనిపించడం లేదు. ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటూ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం చేస్తున్న ఇలాంటి వికృత చేష్టల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ప్రజలు మరింత చైతన్యవంతులై ప్రశ్నించి నిలదీయాల్సిన సమయం ఆసన్నమైంది.

ముఖ్యమంత్రి పరిపాలన చేతకాక ప్రతిరోజూ ఎదురవుతున్న సమస్యల నుంచి బయటపడలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఒకవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు రాజకీయ సంక్షోభాలతో అధికారం ఎక్కడ చేజారిపోతుందనే అభద్రతాభావంతో ఉన్నారు. రాజకీయాలను పక్కు వ్యాపారమయం చేసి, దగాకోరు విధానాలతో ధనార్జనే ధ్యేయంగా ప్రాంతాలను, ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రాంతీయ అసమానతలను ప్రేరేపిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్ఠంలా మార్చారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అన్నివర్గాలు నష్టపోయాయి. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకైన రాజధాని అమరావతిని నాశనం చేశారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరాన్ని నీరుగార్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుకను ఉచితంగా ఇవ్వగా.. నేడు వేలాది రూపాయలు ఖర్చుచేసి ఇసుకను కొనాల్సిన పరిస్థితి. దళలవారీ మద్య నిషేధం చేస్తేనే తిరిగి ఓట్లు అడుగుతానని నమ్మించి మోసం చేశారు. ప్రతి ఏడాది జనవరిలో జాబ్ కేలండర్, మెగా డీఎస్సీ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పి యువతను వంచించారు.

సీపీఎస్ వారంలో రద్దు చేస్తామని చెప్పి.. రాష్ట్రానికి కొత్తగా ఒక్క పరిశ్రమ రాకపోయినా.. ఉన్న పరిశ్రమలే పొరుగు రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయి. సాగునీటి రంగాన్ని, వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారు. గుంతల రోడ్లతో ప్రజలు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. ధరలు, పన్నులు, ఛార్జీల భారంతో సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. ఐదేళ్లలో 25 లక్షలు ఇళ్ల నిర్మిస్తామని చెప్పి చేతులెత్తేశారు. సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారు. విశాఖ రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కమీషన్ రూపంలో 4 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. పేదవారికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు రద్దు చేశారు. రుషికొండను బోడిగుండు చేశారు. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, ద్వారకా మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి విఫలమయ్యారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ రక్షణ లేదు. దళితులను ఊచకోత కోస్తున్నారు. ఇప్పటివరకు రూ.12 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు. ప్రశ్నించిన ప్రతిపక్షాలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు.

ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి అన్ని విధాలుగా వైఫల్యం కావడంతో వైసీపీలో తీవ్రమైన గందరగోళం, అలజడి మొదలైంది. ఒకవైపు 175కి 175 గెలుస్తామని ప్రతిసభలో అదేపనిగా ఊదరగొట్టారు. శాసనసభ్యులు గోడదూకి పారిపోతున్నారు. కొంతమంది సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాలు మారుతూ ఉంటే.. మరికొంత మంది సీట్లే గల్లంతవుతున్నాయి. జగన్ రెడ్డిపై ఎమ్మెల్యేలకు నమ్మకం సడలడంతో పార్టీని వీడటమే తమ ముందున్న కర్తవ్యంగా భావిస్తున్నారు. అలా వీడి వెళ్తున్నవారిని వదిలిపెట్టకుండా వెంటాడి తన కక్షను తీర్చుకుంటున్నారు. కొంతమంది కేవలం భయపడి మాత్రమే జగన్ రెడ్డి వెంట ఉన్నారు. రాబోయే రాజ్యసభ ఎన్నికల్లో శాసనసభ్యులకు గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతున్నారు. జగన్ రెడ్డిని ఎమ్మెల్యేలు నమ్మడం లేదు. ఆయన్ను ఎమ్మెల్యేలు నమ్మడం లేదు.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇద్దరూ పాదయాత్ర చేశారు. ఎక్కడా అడ్డంకులు సృష్టించలేదు. సొంత బాబాయి మరణాన్ని రాజకీయ అవసరాలకు వాడుకున్నారు. బాబాయిని అంతమొందించడమే కాక ఎన్నికల్లో సానుభూతి కోసం చంద్రబాబుపై నెట్టారు. సాక్షాత్తూ తోబుట్టువులే హంతకుల వైపు వేలెత్తి చూపిస్తుంటే.. వారిని రక్షిస్తున్నారు. రాష్ట్రంలో పోలీసులే హంతకులను కాపాడుతున్నారని సుప్రీంకోర్టే వ్యాఖ్యానించడం ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న అరాచకానికి పరాకాష్ఠ. ఇవన్నీ కూడా వ్యక్తిగత విషాదాలు కావు. ఇవన్నీ సామూహిక విషాదాలు. సమష్టిగా పోరాడాల్సిందే తప్ప వ్యక్తులుగా ఆశించిన ఫలితాలు సాధించలేం. అందుకే తెలుగుదేశం-జనసేన-బీజేపీ పొత్తులు పెట్టుకుంటున్నాయి. నేరాలను, అరాచకాలను వ్యవస్థీకృతం చేసి పాలకపక్షమే రాజ్యహింసకు పాల్పడుతున్నప్పుడు అందరూ ఏకం కావాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వ హింస, పీడన, అణచివేతలను ఎదుర్కొనేందుకు ప్రజలందరూ కలిసి రావాలి. సవ్యాంధ్ర సవనాదులను సలుచుకు తింటూ తమ భవిష్యత్ ను నాశనం చేస్తున్న అవినీతి, అరాచక శక్తుల, అనైతిక పాలకుల పీచమణిచే మహోగ్ర శక్తిగా ప్రజలు కదం తొక్కాలి. అరాచక శక్తులను తుదముట్టించే అవకాశాన్ని దేబ్బుకోకూడదు. విజ్ఞత ప్రదర్శించి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటనే వజ్రాయుధం ద్వారా దొంగలు, దోపిడీదారులను సాగనంపాలి.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ఆళ్లగడ్డలో మాజీమంత్రి భూమా అఖిలప్రియ పర్యటన

ఆళ్లగడ్డ (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్ది, మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని, టీడీపీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని మాజీమంత్రి భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గంలోని శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామంలో నిర్వహించిన బాబు మ్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో నాలుగేళ్ల వైసీపీ పాలనలో అన్ని రంగాలు భ్రష్టు పట్టి సంక్షో భంలో కూరుకుపోయాయన్నారు. వాటిని మళ్లీ సరిదిద్ది, గాడిలో పెట్టాలంటే దేశంలోనే గొప్ప విజన్ నున్న నాయకుడిగా గుర్తింపు పొందిన చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. నిరుద్యోగ యువత నిరాసా నిస్పృహలను పారద్రోలడానికి 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని, నెలకు రూ.3వేలు గౌరవ భృతి చెల్లిస్తా మని చంద్రబా బు హామీ ఇవ్వడం సంతోషంగా ఉంద న్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా టీడీపీ పరిపాలన ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలు కల్పించేలా టీటీపీ పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్మార్గుడిని గద్దె దింపడానికి ఉమ్మడిపోరు అవసరం

నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాబు మ్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

అనపర్తి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని మహిళలతో చెప్పిన జగన్ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి మడమ తిప్పిన సీఎం జగన్మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం రాత్రి మండలంలోని నల్లమిల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మద్యపానం నిషేధం చేయకుండా పనికిమాలిన బ్రాండ్‌ల పేరుతో మద్యాన్ని తీసుకొచ్చారన్నారు. అలాగే అధికారంలోకి వచ్చాక కరెంటు బిల్లులు పెంచనన్న జగన్ సమాధానం దెప్పాలన్నారు. ప్రజలు రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేసే టీడీపీ-జనసేన కూటమికి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఓ దుర్మార్గుడిని గద్దె దింపడానికి ఉమ్మడిపోరు అవసరమని, వ్యతిరేక ఓటు చీలకూడదనే లక్ష్యంతో టీడీపీ జనసేన పొత్తు కుదుర్చుకున్నారన్నారు. అనంతరంనల్లమిల్లిలో

చింతలపూడి పోతురాజు ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 100 కుటుంబాల సభ్యులు టీడీపీలో చేరారు. వారందరికీ రామకృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బళ్ళ గోవింద్, నీలపాల త్రిమూర్తులు, వెలుగుబంటి సత్తిబాబు, బాబా, సిరసపల్లి నాగేశ్వరరావు, శ్రీనివాస్, చింతలపూడి పోతురాజు, చింతపూడి రాము, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజలు కోరుకుంటున్నారు: కోళ్ల లలిత కుమారి

శృంగవరపుకోట: రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడే కావాలని తెలుగు ప్రజలు కోరుకుంటున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శృంగవ రపుకోట పట్టణంలోని బూత్ నెంబర్ 28లో బాబు మ్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీవెళ్లి రిజిస్ట్రేషన్ చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికులు, కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలన్నీ అమలవుతాయని వివరించారు. మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్‌నాయుడు, బూత్ ఇన్‌చార్జి చెక్కకిరణ్ కుమార్,

నాయకులు మల్లేశ్వరరావు, రమణాజీ, భీశెట్టి అరుణ, బోనంగి జ్యోతి తదితరులున్నారు.

సైకో ముఖ్యమంత్రిని గద్దె దించే సమయం ఆసన్నమైంది

- టీడీపీలో చేరుతున్న పలువురు వైసీపీ కార్యకర్తలు
- పార్టీ జెండా కప్పి ఆహ్వానించిన టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం): ఈ సైకో ముఖ్యమంత్రిని దించవలసిన అవసరం ఉందని ప్రజలు, ప్రతిపక్షాలు మేధావులు, విద్యార్థులు కలిసికట్టుగా పనిచేయాలని పార్టీలకు అతీతంగా చంద్రబాబుకు, టీడీపీకి మద్దతు ఇవ్వటం చూస్తుంటే ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పని అయిపోయిందని, 2024 ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని అన్నారు. శుక్రవారం వైసీపీకి చెందిన 200 మంది కార్యకర్తలు బొండా ఉమా సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలుగువాడి ఖ్యాతిని ప్రపంచం నలుదిశలా వ్యాపింపేలా చేసిన చంద్రబాబును అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజలు, మేధావులు, విద్యార్థులు పెద్దఎత్తున టీడీపీ వైపు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, డివిజన్ ఇన్‌ఛార్జ్ పైడి శ్రీను, డివిజన్ అధ్యక్షులు కొట్టింపూడి ఉదయ్ శంకర్, బొల్లెద్దుల రవిచంద్ర, ఘంటా కృష్ణమోహన్, సీనియర్ నాయకులు గద్దం రాజేశ్వరరావు, డివిజన్ మహిళ అధ్యక్షురాలు రవసమ్మ, బోను ఇంకాయమ్మ, నక్క వెంకటేశ్వరరావు, అడ్డగర్ల దుర్గారావు, రౌతు మంగ రాజు, జూలూరి సాయి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ఎన్నికల గారడీనే...

- ఐదేళ్ళు కావస్తున్నా మూడు అంకెలు దాటని పేదల ఇళ్ల నిర్మాణం...
- మీ జిమ్మిక్కులకు ప్రజలు మోసపోయే రోజులు పోయాయి : సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): ఎన్నికలు దగ్గర పడటంతో ఇళ్ల రిజిస్ట్రేషన్ పేరుతో ప్రజలను మోసం చేసే విధంగా వైసీపీ ఎన్నికల గారడీ చేస్తుందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామంలో జరిగిన బాబు మ్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అయిదేళ్ళు కావస్తున్నా మూడు అంకెల ఇళు కూడా కట్టలేకపోయారని ఆరోపించారు. ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి తగు సహాయం అందిస్తే పేదలు ఇళ్లు నిర్మించుకుని వుండేవారని అన్నారు. సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకుండా చేసి దోచుకునే విధంగా ఇసుక విధానాన్ని జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కూడా ఇలానే పట్టాలు ఇచ్చి ఎన్నికల జిమ్మిక్కులు చేసి ఓట్లు దండుకున్నారని, మరలా సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడటంతో ఇప్పుడు స్థలాల పొజిషన్ చూపించకుండా, ఎక్కువున్నాయో తెలియని స్థలాలకు రిజిస్ట్రేషన్ చేస్తామని, చేయించుకోకపోతే మీకు స్థలాలు రావని మభ్యబెట్టి ఎన్నికల గారడీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

జగన్ అసమర్థ పాలన ఏంటో ప్రజలకు అర్థమైందని, ఎక్కడ ఉన్నాయో తెలియని స్థలాలకు పట్టాలు, వాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంటే మరలా మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరని జగన్మోహనరెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సంసిద్ధంగా వున్నారని సత్యానందరావు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల మరియు ఉచ్చిలి గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల అభ్యున్నతి

- గురజాలలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని ఆధ్వర్యంలో జయహో బీసీ

గురజాల (చైతన్యరథం): టీడీపీతోనే బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా అభ్యున్నతి సాధించారని, వారి ఉన్నతే టీడీపీ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం గురజాల టౌన్‌లో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ... బీసీలకు రాజ్యాధికారం టీడీపీ హయాంలో సాకారమయిందని, మత్స్యకారులకు బోట్లు, వలలు, రవాణాకు వాహనాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. బీసీలకు ఇచ్చిన ఎనిమిదివేల ఎకరాల అసైన్డు భూములను సైకో జగన్ ప్రభుత్వం వెనక్కు లాక్కొని వారిని రోడ్డుమీద పడవేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు టీడీపీ ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లు కట్టిస్తే వాటికి నీలి రంగులు వేసుకొని ఇంతవరకు పంచ లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడేది బీసీలేనని, బీసీల ఉన్నతి టీడీపీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీరవల్లిపాయలో ఎన్నికల ప్రచారంలో కన్నా

సత్తెనపల్లి (చైతన్యరథం): బీరవల్లిపాయ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని మాజీ మంత్రి సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మొదలుపెట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా మహిళలు హారతులతో ఘన స్వాగతంపలికారు కన్నా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు.

కన్నా మాట్లాడుతూ.....మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకాలను ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ నైఖరి పై నిప్పులు చేరిగిన మాజీ మంత్రి కన్నా... గ్రామంలోని కొన్ని సమస్యలు మహిళలు వివరించారు. మంచినీటి సదుపాయం లేదని రోడ్లు సరిగా లేవని వివరించారు వారికి తెలుగుదేశం జనసేన ప్రభుత్వం వచ్చినాక రోడ్లు మంచినీటి సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. మనమందరం కలిసి ఈ బ్రిటిష్ పరిపాలనకు "చెరమగీతం" పాడి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కూటమని బలపర్చాలని తెలియజేశారు.

అవినీతి సొమ్ముతో అడ్డగోలు ప్రచారం

- సీఎం జగన్ పై మండిపడ్డ మహమ్మద్ నజీర్

విశాఖ (చైతన్యరథం): అవినీతి సంపాదనతో సినిమాలు తీసి ప్రజలపై రుద్దాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలవడం కోసం జగన్ అనేక స్టంట్లు చేస్తున్న జగన్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యాత్ర -2 చిత్రంతో వైసీపీ నాయకులు గొప్ప సేవ చేశారనే ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సినిమాకు 20 శాతం ఆక్యుపెన్సీ కూడా లేదన్న ఆయన... యాత్ర -2 సినిమాతో లేని గొప్పలు చూపించి డప్పుకొట్టుకుంటున్నారని అన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలకు జరిగిన మేలు శూన్యమని, రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ పూర్తిగా నిర్వీర్యమైయాయన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతో ఉన్న జగన్.. ఊరూరా సిద్ధం అంటూ పోస్టర్లు వేసి హడావిడి చేయడం మేకపోతు గాంభీర్యం కాకపోతే మరేంటనీ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన కూటమి విజయం సాధించడం ఖాయమని, ఇప్పటికే అనేక సర్వేలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన రెడ్డి, బొడ్డేటి మోహన్, అబ్దుల్ చిన్ రహ్మాన్, పొడుగు కుమార్, మహమ్మద్ జఫ్ రూల్లా, మహమ్మద్ గౌస్, పెద్దాడ పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీలను వెన్ను విరిచిన జగన్ ప్రభుత్వం

- జయహో బీసీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్

తంబళ్లపల్లె (చైతన్యరథం): బీసీ కులాలకు అనేక రకాలుగా జగన్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్ అన్నారు. నియోజకవర్గం, పెద్దమండ్యం నందు.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు.. భారీ ర్యాలీతో పెద్ద ఎత్తున జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. బీసీలకు ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలు వివరిస్తూ.. బీసీ కులాలకు అనేక రకాలుగా జగన్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది అని.. బీసీ కులాలకు ఒక్క గౌరవ ప్రదమైన పదవి కూడా ఇవ్వలేదని, కేవలం కార్పొరేషన్లు మాత్రమే మిగిలాయి అని..ఒక్క బీసీ కార్పొరేషన్ కి కూడా ఒక్క పైసా డబ్బు విడుదల చేసింది లేదనీ.. పైగా ఉన్న డబ్బులను వేరే పథకాలకు మళ్లించారానీ..స్థానిక సంస్థల ఎన్నికల్లో 10% రిజర్వేషన్ తగ్గించారు..75 మందికి పైగా బీసీలు హత్య చేయబడ్డారు.. 2500 మంది పైన దాడులు చేశారు. నిరుద్యోగులకు 70వేల కు పైగా బీసీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు.. బీసీలకు చెందిన 14 లక్షల ఎకరాలు అసైన్డ్ భూములను కబ్జా చేశారు.. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని ఆయన అన్నారు. బీసీ స్కాలర్షిప్, ఆదరణ పథకం, బీసీ కార్పొరేషన్లు నిర్వీర్యం, ఏపీ స్టడీ సర్కిల్స్ లాంటి ఎన్నో పథకాలను తీసివేశారు. అని..తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మళ్ళీ సీఎం అయిన వెంటనే మళ్ళీ బీసీలకు పూర్వ వైభవం తెస్తామని తెలియజేశారు.

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మాట్లాడుతూ.. 2014 నుండి 2019 వరకు 5 సంవత్సరాల కాలంలో తంబళ్లపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే గా శంకర్ యాదవ్ 2 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, రాబోయే 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని, నియోజకవర్గ ప్రజలు శంకర్ యాదవ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్ళీ అసెంబ్లీకి పంపుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన కోఆర్డినేటర్ సాయినాథ్, పోల్ కోఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు, రాష్ట్ర వడ్డెర సాధికార సభ్యుడు పల్లపు నాగార్జున, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వల్లిగట్ల వెంకటరమణ, రాయచోటి రజక సాధికార కన్వీనర్ జ్ఞానమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ అర్గనైజింగ్ సెక్రటరీ శంకరప్ప జయరాం, మేకల రెడ్డి శేఖర్, రాష్ట్ర యాదవ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కోమటం నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్ కోసం తొలి ఓటు వేయండి

- సైకో ఐదేళ్ల పాలనలో నష్టపోయింది యువతే
- మళ్లీ జగన్ వస్తే.. రాష్ట్రాన్ని ఎవరూ కాపడలేరు
- కొత్త ఓటర్లకు మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి

రాప్తాడు (చైతన్యరథం): కొత్తగా ఓటు హక్కు పొందిన వారు.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్ కోసం ఓటు వేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలో వివిధ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయాలపై విద్యార్థులు ఏమంటున్నారన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్లకు సునీత కొన్ని సూచనలు చేశారు. మీరంతా ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో.. ఆ ఓటు రాష్ట్ర భవిష్యత్ కోసం ఉపయోగపడేలా చూసుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో మీరంతా చూశారని.. మరోసారి వైసీపీ వస్తే.. ఇంకా దారుణమైన పరిస్థితులు చూస్తారన్నారు. ఈ ఐదేళ్లలో జిల్లాకు ఒక్క పరిశ్రమైనా వచ్చిందా.. ఒక్కరికైనా ఉద్యోగాలు కల్పించారా అని ప్రశ్నించారు. కేవలం సచివాల యాల ద్వారా ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం తప్ప.. వేలాది మంది యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్తుంటే ఏం సమాధానం చెబుతారన్నారు. అదే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేశంలోనే అత్యంత పెద్ద ఆటో మొబైల్ సంస్థ కియా వచ్చిందన్నారు. దాని ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనుబంధంగా ఎన్నో కంపెనీలు వచ్చాయన్నారు. ఇంకా పరిశ్రమలు వచ్చేవని.. కానీ వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు అవి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్ ఉంటుందని.. ఆయన యువతకు ఏం చేయాలన్న దానిపై ఒక ప్రణాళికతో ఉన్నారన్నారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టోలో కూడా యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన మీద స్పష్టమైన హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. యువతంతా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని సునీత విజ్ఞప్తి చేశారు.

టీడీపీ-జనసేన కూటమిని గెలిపించాలి

- ఇంటింటికి పులివర్తి సుధారెడ్డి -

చంద్రగిరి (చైతన్యరథం): టీడీపీ, జనసేన కూటమిని గెలిపించాలని, అధికారంలోకి రాగానే చంద్రబాబు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి వ్యాఖ్యానించారు. బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాకాల మండలం దామలచెరువు పంచాయతీలో ఆమె పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం సుధారెడ్డి మాట్లాడుతూ... మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, 18 ఏళ్లు నిండిన అడపిల్లలకు రూ.18 వేలు, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు, చదువుకునే విద్యార్థులకు రూ 15వేలు చొప్పున అందిస్తామన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని, మరోసారి ఓట్లకోసం వస్తున్న వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలన్నదే మా ఆశయం

- సామకోటి ఆదినారాయణ అధ్వర్యంలో 3వ రోజు కొనసాగిన అన్న క్యాంటీన్

పుట్టపర్తి (చైతన్యరథం): ప్రతి పేదవాని ఆకలి తీర్చాలన్నదే తమ ఆశయమని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ వ్యాఖ్యానించారు. పుట్టపర్తిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఆదినారాయణ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద మూడోవరోజు పేదలకు భోజనం అందజేశారు. పేదవానికి కూడు,గూడు,నీడ అందించినప్పుడే నిజమైన సామాజికాభివృద్ధి సాధించినట్లు అన్న నందమూరి తారకరామారావు చూపిన బాటలోనే తాను పయనిస్తున్నానని సామకోటి తెలిపారు. పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతోనే చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, జగన్ అధికారంలోకి వచ్చక వాటిని రద్దు చేసి పేదల కడుపు కొట్టారని అన్నారు. పేదవాడి కడుపు నింపడమే తమ లక్ష్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందులలో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయం

- వేంపల్లిలో జీటెక్ రవి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ
- పార్టీలో చేరిన వైసీపీ మైనార్టీ కార్యకర్తలు

పులివెందుల (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ జెండా ఎగురవేయడం గ్యారెంటీ అని టీడీపీ నేత బీటెక్ రవి వ్యాఖ్యానించారు. శుక్రవారం పులివెందుల నియోజకవర్గం వేంపల్లి పట్టణంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన 50 మైనార్టీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి బీటెక్ రవి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019 ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లాలో అన్ని సీట్లలో వైసీపీని గెలిపించారని, మరి ఒక్కరికైనా న్యాయం చేశారా? అని బీటెక్ రవి నిలదీశారు. కడప జిల్లాలో 35 మండలాలు దుర్భిక్షంలో వున్నాయని, 20 ఏళ్లలో ఇంత తక్కువ వర్షపాతం ఎప్పుడూ నమోదు కాలేదన్నారు. అయినప్పటికీ జగన్ కరువు మండలాలను ప్రకటించడం లేదని బీటెక్ రవి ఫైర్ అయ్యారు. ఒక్క ఛాన్స్ అని కథలు చెప్పి, ముద్దులు పెట్టి.. ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. తనకు తండ్రి లేడు, బాబాయి లేడని గత ఎన్నికల్లో ఓట్లు అడిగిన జగన్... అధికారంలోకి వచ్చిన తర్వాత సీబీఐ విచారణ వద్దన్నారని దుయ్యబట్టారు. రాయలసీమకు మొట్టమొదటిసారిగా నీళ్లు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని.. గండికోట రిజర్వాయర్, తెలుగు గంగను తవ్వింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. గండికోట ద్వారా పులివెందులకు నీళ్లిచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. జగన్ రాలయసీమ ద్రోహి అని బీటెక్ రవి మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో పులివెందుల ప్రజలు సైతం టీడీపీకి ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీసీలను నమ్మించి మోసం చేసింది జగన్

తంబళ్లపల్లె జయహో జీసీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్

తంబళ్లపల్లె (చైతన్యరథం): జీసీలను నమ్మించి మోసం చేసిన జగన్... వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జీసీలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టీడీపీ జయహో జీసీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్కొన్నారు. పెద్దమండ్యమండలం కన్నేనర్ జిల్లా వెంకటరమణ అధ్వర్యంలో నిర్వహించిన జయహో జీసీ కార్యక్రమంలో శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీదేనని, 34శాతం ఉన్న రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించి జగన్‌రెడ్డి జీసీలకు అన్యాయం చేశారన్నారు. జీసీలకు కార్పొరేషన్ల ఏర్పాటు చేయడం మినహా ఒక్క రూపాయి నిధులు కూడా వెచ్చించలేదన్నారు. నియోజకవర్గంలో జీసీ ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం లేకుండాపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో జీసీలంతా ఏకతాటిపైకి వచ్చి టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాన్యుడి నడ్డి విరిస్తున్న జగన్ సర్కార్

- దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన
- మండిపడ్డ తాడిపత్రి టీడీపీ ఇన్‌ఛార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి (చైతన్యరథం): నిత్యావసర వస్తువుల ధరలు పెంచి రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరిచిందని, గ్యాస్, పెట్రోల్, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు ఇలా అన్నింటిని పెంచి మధ్యతరగతి కుటుంబాలపై భారం మోసిందని తాడిపత్రి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ అస్మిత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం తాడిపత్రి పట్టణంలో 33,34 వార్డుల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలపై విద్రతమైన పన్నులు వేసి మరి దోచుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపించకపోతే మన ఆస్తుల్ని కూడా లాక్కునే ప్రయత్నం చేస్తాడని అన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, జెసి అనుచరులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని 2వ వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

అన్ని వర్గాలను నిరాశపరిచే విధంగా బుగ్గన బడ్జెట్

- అంతెల గారడీ తప్ప ఏ మాత్రం ఉపయోగం లేదు
- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్

గుంతకల్లు (చైతన్యరథం): వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అప్పులాంధ్రప్రదేశ్‌గా మారిందని, అన్ని వర్గాలను నిరాశపరిచే విధంగా బుగ్గన బడ్జెట్ ఉందని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ విమర్శించాడు. నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ తన క్యాంప్ కార్యాలయం నందు ఏపీ బడ్జెట్ పై పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రం అప్పులాంధ్రప్రదేశ్‌గా మారిందని, అన్ని వర్గాలను నిరాశపరిచే విధంగా బుగ్గన బడ్జెట్ ఉందని విమర్శించాడు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవని, అంతెల గారడీ తప్ప ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. రూ.13వేల కోట్ల రెవిన్యూ లోటును రూ.44వేల కోట్లకు, రూ 35 వేల కోట్ల ప్రత్య లోటును రూ.60 వేల కోట్లు పెంచిన ఘనత బుగ్గనదని మండిపడ్డారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58లక్షల కోట్లు, మద్యం బాండ్లు రూ.16వేలు కోట్లు, కార్పొరేషన్ హామీలు రూ.1,10,603కోట్లు, కార్పొరేషన్ తనఖాలు రూ.94,928 కోట్లు, డిస్కమ్ బకాయిలు రూ.27,284కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు 95,400కోట్లు వైసిపి హయాంలో రెట్టింపు అయినా ఏపీ అప్పులు. 2019లో టిడిపి తీసుకున్న దాని కంటే 4 రెట్లు అప్పు చేసారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ఇప్పటివరకు 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది, సర్ చార్జీల పేరుతో మరింతగా ప్రజల నడ్డి విరుస్తూ చార్జీలు వసూలు చేస్తుందన్నారు. నాడు నేడు పేరుతో స్కూలుకు వేసిన రంగులలో 3 వేల కోట్లు అవినీతి, విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ.1000 కోట్లు అవినీతి, జగనన్న విద్యా దీవెనలో 7లక్షల మంది విద్యార్థులు కోత విధింపు, నాసిరకం మద్యం అమ్ముతూ రూ.30వేల మందిని పోట్టన పెట్టుకున్న జగన్ సర్కార్ మద్యం మీద వచ్చే డబ్బుతో ప్రభుత్వం నడిపిస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కి బడ్జెట్ లో నిధులు అంతంత మాత్రమే అని టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ రద్దు చేసిన ఘనత సైకో ప్రభుత్వనిదని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు, రూ.35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్ లో మొండి చేయి, రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య తగ్గించి నున్న వడ్డీ పంట రుణాలను 5 లక్షల నుంచి 3 లక్షలకు కుదింపు చేశారని, పేరుకే బీసీ సంక్షేమం సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్లు దారిమళ్లింపు,30 పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డికి, వైసిపి ప్రభుత్వానికి దక్కిందని వైసిపి హయాంలో తీసుకొచ్చిన ప్రతి స్కీమ్స్ స్కామ్ గా మారిందని సైకో రెడ్డిని గద్దే దింపటానికి ప్రజలు చేచి చూస్తున్నారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారని తెలియజేశారు... ఈ కార్యక్రమం లో కేశప్ప,రాయల్ రామయ్య, తలారి మస్తానప్ప, జంకల జగన్నాథం,రామన్న చౌదరి,కృష్ణ రెడ్డి, కురుబ శివన్న, పీకేసీగోపాల్,రంజాన్,చంద్రయ్య,రవి, రామాంజనేయులు, సురేంద్ర, మల్లేష్ గుంతకల్లు పట్టణం, మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో భవిష్యత్తు గ్యారంటీ

- పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేఈ శ్యామ్ కుమార్

పత్తికొండ (చైతన్యరథం): తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో ఉదయం 6 గంటలకు బాబు షూరిటి-భవిష్యత్తు గ్యారెంటీ టీడీపీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తిరుగుతూ పత్తికొండ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కెఈ.శ్యామ్ కుమార్ వివరించారు. ఆయన మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క పథకాన్ని అమలోకి తీసుకువస్తుందని హామీ ఇచ్చారు. మహాశక్తి పథకాలతో ఉన్న కరపత్రికలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను త్వరలోనే నస్సి పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని.. ప్రతి ఒక్క కార్యకర్త టీడీపీని గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

టీడీపీకి పెరుగుతున్న ఆదరణ

- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన అయితపల్లి గ్రామం నుంది 25 కుటుంబాలు, పట్టణంలోని 20వ వార్డులో కామయ్య తోటకు చెందిన 40 కుటుంబాల వారికి టిడిపి కండువాలతో సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వంలో సాగుతున్న అరాచకాలను తట్టుకోలేని చాలామంది టీడీపీలోకి వలస వస్తున్నారన్నారు. వైసిపి పాలనలో అర్హులైన లబ్ధదారులకు పింఛన్లు రావడం లేదని పలువురు మహిళలు కాలవతో మొరపెట్టుకున్నారు. ఇన్పుట్ సబ్సిడీ కూడా తమకు రావడం లేదని రైతులు ఆవేదన చెందారు. టిడిపి హయాంలో ఇన్పుట్ సబ్సిడీ , పంట రుణాలు సక్రమంగా అందేవని ఆయన గుర్తు చేశారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాలు పార్టీలోకి చేరడం సంతోషదాయకరమని కాలవ అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవడానికి అలాగే రాయదుర్గంలో తనని ఎమ్మెల్యేగా గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మాజీ జడ్పీటిసి విజయ్ కుమార్, సైతోట రామంజి, బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడ్డిపుడి మహబూబ్ బాషా, వేణు, వై. వెంకటేశులు, బేకరి తిప్పేస్వామి, ఎస్సీ సెల్ మల్లి, యువత వాల్మీకి అశోక్, దాసరి సత్తి,తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో బీసీలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ టీడీపీ

- పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బికె. పార్థసారథి

పెనుకొండ (చైతన్యరథం): టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అన్ని విధాల పెద్దపీట వేసి దేశంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చి, అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు,పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బికె. పార్థసారథి తెలియజేసారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయం ప్రాంగణంలో జయహో బీసీ కార్యక్రమం సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు, నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి కే పార్థసారథి ఆదేశాలతో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుంటి మద్ది రంగయ్య అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అన్ని విధాల పెద్దపీట వేసిందన్నారు. దేశంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ మొదటగా అధికారంలోకి వచ్చినపుడు నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో ఎక్కువ మంది బీసీలకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం బీసీల ఓట్లతో గద్దెనెక్కి బీసీలకు మొండి చేయి చూపిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి బీసీల సత్తా ఏంటో ఓట్ల రూపంలో చూపి వైసిపిని బంగాళాఖాతంలో కలపాలని పిలుపు నిచ్చారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కార్పొరేషన్లు ప్రవేశపెట్టి బీసీల అభ్యున్నతికి కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ ,రాష్ట్ర సాధికారక కన్వీనర్లు గంగలకుంట రమణ, పాండురంగప్ప, సగరగోపాల్,హజూర్, ఈశ్వర్, కన్వీనర్లు, రవిశంకర్,సిద్దలింగప్ప, సిద్దయ్య, నరహరి, లక్ష్మీరెడ్డి, గాయత్రి,జనసేన పట్టణ అధ్యక్షులు లోకేష్ ,లీగల్ సెల్ అధ్యక్షులు శివశంకర్,జిల్లా యాదవ సాధికారిక అధ్యక్షులు కేశవయ్య, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు అశ్వర్థప్ప,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు,సర్పంచ్ శ్రీనివాసులు, జిల్లా కురుబ సాధికారిక అధ్యక్షులు గోవిందప్ప,కౌన్సిలర్లు గీతా హనుమంతు, గిరి,వేంకటగిరి పాళ్యం శ్రీనివాసులు,లక్ష్మీనారాయణరెడ్డి,రామకృష్ణ,అనసూయమ్మ,పోలిరెడ్డి, అశ్వర్థ నారాయణ,రియాజ్,కటిక కన్నా,మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్‌లు గ్రామ పంచాయతీ అధ్యక్షులు, మహిళలు,జనసేన పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బద్వేలు మున్సిపాలిటీ 18వ వార్డులో భవిష్యత్తు గార్యంటీ

- పాల్గొన్న టీడీపీ బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్

బద్వేలు (చైతన్యరథం): బద్వేలు మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ, యువనేత రితేష్ రెడ్డి ల ఆదేశాల మేరకు..బద్వేలు మున్సిపాలిటీ 18 వ వార్డు పోలింగ్ బూత్ నెంబర్ 233 పరిధిలోని పూసలవాడలో శుక్రవారం టీడీపీ బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో "బాబుషూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ" కరపత్రాలను కార్యకర్తలతో కలిసి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల సంక్షేమం కొరకు ఆరు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెదేపాకు మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీసీ నాయకులు బద్వేలు వెంకటసుబ్బయ్య(బాబు), వద్దమాను గురుబ్రహ్మం, వెంకటసుబ్బయ్య,మందపల్లి మహేష్,నారాయణ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చాలన్నదే సామకోటి ఆశయం

పుట్టపర్తి (చైతన్యరథం): నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ప్రతి పేదవాని ఆకలి తీర్చుట కోసం తక్కువ ధరకే నాణ్యమైన భోజనాన్ని అందించాలనే అన్నా క్యాంటీన్లను అందించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్లు తీసివేయడం పేదవాడి కడుపు కొట్టడం దురదృష్టకరమని పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రంలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి ఐదు రూపాయలకి పేద ప్రజలకు కడుపు నింపే అన్న క్యాంటీన్లను అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో 3వ రోజు పునః ప్రారంభించి చంద్రన్న ఆశయం కోసం ప్రతి పేదవాని ఆకలి తీర్చాలన్నదే సామకోటి ఆదినారాయణ ఆశయమన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదట పేదవాడి కడుపు నింపే అన్న కాంటీన్ ప్రారంభించి,ఈ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని ఆయన తెలియజేశారు.

కొండపిలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన పలువురు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి

కొండపి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు పెరుగుతున్నాయి. తాజాగా కొండపి నియోజకవర్గంలోని శానంపూడి గ్రామానికి చెందిన 45 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువా కప్పి ఎమ్మెల్యే స్వామి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, ఉపాధి అవకాశాలు లేకయువత ఇతర రాష్ట్రా లకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలక నచ్చక వైసీపీని వీడి పలువురు టీడీపీలో చేరుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ

టీడీపీ హయాంలోనే బీసీలు, మైనార్టీలకు పెద్దపీట

పెదకూరపాడు (చైతన్యరథం): పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జి డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశానుసారం అచ్చంపేట గ్రామంలో రాజీవ్ నగర్ 52వ బూతులో మన ఇంటికి మనలి కొమ్మాలపాటి మన అచ్చంపేట గ్రామం రాజీవ్ నగర్ కాలనీ 52 వ బూత్ లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తు మేనిఫెస్టో వాల్ పోస్టులు గోడలకు అంటిస్తున్న నాయకులు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే పథకాలు వివరిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలను చైతన్యవంతులు చేస్తు, అసమర్థ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు రక్షణచట్టం కల్పిస్తుంది అని వారన్నారు. బీసీలకు మైనార్టీలకు సంక్షేమ రంగంలోనూ రాజకీయ రంగంలోనూ కల్పించేది తెలుగుదేశం పార్టీ అని వారన్నారు. బీసీలకు రక్షణ చట్టం తీసుకొచ్చి వారికి రక్షణ కల్పిస్తుందని వారన్నారు. బీసీలపై జరుగుతున్న దాడులు అక్రమ కేసులను పెట్టే అవినీతిమంతమైన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె నింపాలని నాయకుల కోరారు.

జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): పుల్లలచెరువు పట్టణంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ లకు ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రతి ఒక్కరికి అన్యాయమే జరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాంలోనే బీసీలకు న్యాయం చేకూరిందని తెలిపారు.

బీసీలందరు చంద్రబాబు వెంటే ఉన్నారని, అందరూ ఏకమై చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని ఎరిక్షన్ బాబు కోరారు. కార్యక్రమంలో బీసీ నాయకులు, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాబోతున్నది తెలుగుదేశం - జనసేన ప్రభుత్వమే

- ధరల మంటలో రాష్ట్రాన్ని నెంబర్-1 చేసిన జగన్: ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో రాబోతున్నది తెలుగుదేశం - జనసేన కూటమి ప్రభుత్వమే అని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు . తాజా సర్వేలు కూడా అదే మాట స్పష్టం చేస్తున్నాయని, జగన్ ఓటమిని ముందే ఖరారు చేస్తున్న మరో సంకేతమిది అన్నారు ప్రత్తిపాటి. ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్న విషయమే ఇండియా టుడే సర్వేలో మరోసారి తేటతెల్లమైంది అన్నారు. ఇటీవల మూడ్ ఆఫ్ ది నేషన్ పేరుతో ఇండియా టుడే నిర్వహించిన సర్వేలో తెలుగుదేశం - జనసేన కూటమికి 17, వైకాపాకు ఎనిమిదే ఎంపీ సీట్లు వస్తాయని తేలడం ఇకపై జరగబోయేదేంటో చెప్పకనే చెప్పినట్టైందన్నారు ప్రత్తిపాటి. చిలకలూరిపేటలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల జీవితాల్ని దుర్భరంగా మార్చిన ధరలమంటపైనా ఆందోళన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. ఒకవైపు విధ్వంసం, మరోవైపు అరాచకం తప్ప పాలన తెలియని జగన్ రాష్ట్రాన్ని అన్నివిధాల నాశనం చేశారని, అభివృద్ధిలో పాతాళానికి పడేసి, ధరల మంటలో దేశంలో నెంబర్-1 స్థానంలో నిలిపారు ఎద్దేవా చేశారు ప్రత్తిపాటి పుల్లారావు. సంక్షేమం పేరిట బటన్ నొక్కుతున్నా అని డ్రామాలాడూ రూపాయి ఇచ్చి పదిరూపాయలు కొట్టేస్తూ అన్నివర్గాల ప్రజల్ని రోడ్లపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిదేళ్ల జగన్ పాలన ఎలా ఉందో షాక్ కొడుతున్న కరెంటు బిల్లు, మంట పుట్టిస్తున్న పెట్రోల్, డీజల్ ధరలు, వాతలు తేలేలా చేస్తున్న ముస్సిపల్ పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలే తార్కాణమన్నారు ప్రత్తిపాటి. అందరి భవిష్యత్ బావుండాలంటే రానున్న ఎన్నికల్లో ప్రజలంతా తెదేపాకు మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు.

తెలుగుదేశంతోనే పల్లె ప్రగతి

- గ్రామాభివృద్ధి జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో శూన్యం
- సమస్యలేని గ్రామాలే లక్ష్యంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా
- పల్లె బాటలో వర్ల కుమార్ రాజా హామీ

పామర్రు (చైతన్యరథం): అభివృద్ధికి, సుపరిపాలనకు కేంద్రంగా ఉండే రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సమస్యలకు నెలవుగా మార్చాడు. ఎమ్మెల్యే కైలే అనిల్ నియోజకవర్గాన్ని దోపిడీకి కేంద్రం చేశాడు. సమస్యల్లో చిక్కుకున్న ప్రతి పల్లెనూ సస్యశ్యామలం చేసి, అభివృద్ధికి చిరునామాగా మార్చి తీరుతానని పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా హామీ ఇచ్చారు. 'పల్లెబాట' ఐదవ రోజు పామర్రు మండలం కొండిపర్రు, రిమ్మనపూడి, కొండయిపాలెం, ఐసంపూడి, అడ్డాడా, గాంధీ ఆశ్రమం, కొమరవోలు కొత్త కాలనీ,కొమరవోలు ఎస్సీ కాలనీ,చేపట్టాడు. ఐదేళ్లుగా జగన్ రెడ్డి గ్రామాల్లో కనీస సదుపాయాలు కల్పించాలన్న ఆలోచన కూడా చేయలేదు. రోడ్లు కొత్తవి వేయం పక్కన పెడితే.. కనీసం మరమ్మతులకు కూడా దిక్కులేదు. మురుగు కాల్వలు, పంట కాలువల దుస్థితి వర్ణనాతీతం. నరేగా పనుల్ని రాష్ట్రంలోని 23తాళలకు అనుసంధానం చేసి, గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుది. పంట కుంటల నుండి అంగన్వాడీ, పంచాయతీ కార్యాలయాల వరకు అన్నింటినీ అభివృద్ధి చేశారు. కానీ నేడు జగన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కైలేకి దోపిడీపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేకుండా పోయింది. చంద్రబాబు దెత్త నుండి సంపద సృష్టించారు. జగన్‌రెడ్డి దెత్తపై కూడా పన్నులేసి ప్రజల్ని పీల్చుకు తిన్నాడు. ఇలాంటి దుర్మార్గుల్ని రాష్ట్రం నుండి తరిమినపుడే అభివృద్ధి సాకారమవుతుంది. పల్లెల ప్రగతికి అనుక్షణం కష్టబడతాను. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దేశంతో పోటీ పడే స్థాయికి తీసుకొచ్చి తీరుతానని వర్ల కుమార్ రాజా ప్రమాణం చేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,పార్లమెంటు నాయకులు,నియోజకవర్గ నాయకులు,మండల అధ్యక్ష కార్యదర్శులు,గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు,తెలుగుయువత నాయకులు, తెలుగు మహిళలు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చింతలపాలెం గ్రామంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ

- సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ
- బుగ్గన బడ్జెట్ అంకెల గారడీ
- నవ్యాంధ్రప్రదేశ్ ను అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చిన జగన్ పాలన
- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట (చైతన్యరథం): మండలం చింతలపాలెం గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" పేరుతో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ - జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ ఫిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ మీ బిడ్డగా వచ్చా వచ్చే ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని అభ్యర్థించాడు. ఆదరించిన ప్రజల కోసం ఎందాకైనా వెళ్లి పోరాటం చేస్తానని నా తుది శ్వాస విడిచే వరకు ప్రజాసేవలోనే ఉంటానన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడినేనని ప్రజలకు చేకూరిన ప్రయోజనం శూన్యమని డా.చదలవాడ విమర్శించారు.13 వేల కోట్ల రెవిన్యూ లోటును 44 వేల కోట్లకు పెంచిన ఘనత మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అని ఎద్దేవా చేశారు.35 వేల కోట్ల ద్రవ్య లోటును 60 వేల కోట్లకు పెంచిన గొప్ప ఆర్థిక సంస్కర్త బుగ్గన అని మండిపడ్డారు. పన్నుల బాదుడు తప్ప కొత్త బడ్జెట్లో ఉపయోగపడేది ఏదీ లేదని డా. చదలవాడ వాపోయారు.ప్రస్తుతం ఎపీ అప్పులు 11.58 లక్షల కోట్లు,మద్యం బాండ్లు 16 వేల కోట్లు,కార్పొరేషన్ హామీలు 1,10,6033 కోట్లు,కార్పొరేషన్ తనకాలు 94,928 కోట్లు,డిస్కం బకాయిలు 27,248 కోట్లుకోట్లు,కాంట్రాక్టు బిల్లులు 95460 కోట్లు రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో ముంచారన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పులు రెట్టింపు అయ్యాయని 2019 వరకు టీడీపీ చేసిన అప్పు కంటే నాలుగు రెట్లు ఎక్కువగా చేసి ప్రజలకు పప్పు బెల్లాలు పంచి వైసీపీ నాయకులు పంచభక్ష పరమాన్నాలు తింటున్నారన్నారు.జగన్ ప్రతి స్కీములో పెద్ద స్కాం ఉందని,పన్నుల పెంపు ధరల మోతతో ప్రజల రక్తాన్ని పిలుస్తున్నారని దా??చదలవాడ అరవింద బాబు ఆరోపించారు.పేరుకే టీసీ సబ్ ప్లాన్ నిధులని 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి 30 సంక్షేమ పథకాలను రద్దు చేసి బీసీలను బ్యాక్వర్డ్ క్యాస్ట్ గా ఉంచడానికి జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారన్నారు.నవ్యాంధ్రప్రదేశ్ ను అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన అప్పులనే గొప్ప అభివృద్ధి గా చెప్పే అపర మేధావులు,ఆర్థిక నేరగాళ్లు వైసీపీ నేతలను చూసి పక్క రాష్ట్ర నాయకులు సైతం నవ్వుకుంటున్నారన్నారు.నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చాలంటే మనమందరం చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని అరవింద బాబు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్,కడియం కోటి సుబ్బారావు,టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమా / స్పోర్ట్స్

'జై హనుమాన్' పుకార్లకు చెక్ పెట్టిన వర్మ!

ఈ ఏడాది సంక్రాంతికి యునానిమస్ హిట్‌గా నిలిచిన చిత్రం 'హనుమాన్'. తక్కువ బడ్జెట్‌లో నిర్మించిన ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా రూ.300 కోట్లు కలెక్షన్ చేసింది. ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో నిరంజన్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా సందడి ముగిసిన తర్వాత ఇప్పుడు మరో కొత్త వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అదేమిటంటే 'హనుమాన్' సాధించిన భారీ కలెక్షన్స్ దర్శకనిర్మాతల మధ్య గొడవలకు కారణమైందన్నది ఆ వార్త. ఈ సినిమాకి వచ్చిన లాభాల్లో తనకు వాటాగా రూ.30 కోట్లు ఇవ్వాలని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ డిమాండ్ చేస్తున్నాడని, ఈ విషయంలో నిర్మాత నిరంజన్‌రెడ్డి ఒత్తిడి తీసుకొస్తున్నాడని ప్రచారం జరుగుతోంది. ఇదే కాదు, ఈ సినిమాకి సీక్వెల్‌గా 'జై హనుమాన్'కి సంబంధించి కొంత అడ్వాన్స్ ఇవ్వాలని, లాభాల్లో వాటా కావాలని ముందే అడుగుతున్నాడని చెప్పుకుంటున్నారు. తన షరతులు ఒప్పుకోకపోతే సీక్వెల్ కోసం తాను పనిచేయనని ప్రశాంత్‌వర్మ చెప్పినట్టు ప్రచారం జరుగుతోంది.

తాజాగా డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన ఎక్స్ పేజీలో నిర్మాత నిరంజన్‌రెడ్డితో కలిసి దిగిన ఫోటోను షేర్ చేశారు. ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో ఫోన్ చూసుకుంటూ నవ్వుకుంటున్నారు. ఈ ఫోటోను షేర్ చేస్తూ తమపై వస్తున్న నెగిటివిటీని తీసిపారేస్తూ నవ్వుకుంటున్నట్టు రాసుకొచ్చారు. తాము హనుమాన్ స్క్రిప్ట్‌ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రశాంత్‌వర్మ పెట్టిన ఒక్క పోస్ట్ వల్ల తమ మధ్య గొడవలు ఉన్నాయని వస్తున్న రూమర్స్‌కి ప్రశాంత్‌వర్మ చెక్ పెట్టాడని నెటిజన్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

నాకు నచ్చ లేదు: సందీప్ కిషన్

సినిమా ఇండస్ట్రీలో ఈ మధ్యకాలంలో చిన్న హీరోలు కూడా డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేసేందుకు సిద్ధపడుతున్నారు. అయితే కొందరు సక్సెస్ అవుతున్నారు, కొందరు కాలేకపోతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త కంటెంట్‌తో సినిమాలు చేస్తూ సక్సెస్‌ని వెతుక్కుంటూ వెళ్ళే హీరోల్లో సందీప్ కిషన్ ఒకరు. గత ఏడాది సందీప్ కిషన్ హీరోగా రూపొందిన 'మైఖేల్' గురించి సందీప్ కిషన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

ఏ హీరో అయినా తను సినిమా ఎంతో కష్టపడి చేశానని, కంటెంట్ మీద ఎంతో నమ్మకం పెట్టుకున్నానని చెబుతారు. 'మైఖేల్' చిత్రం కోసం సందీప్ కిషన్ ఎంతో కష్టపడ్డాడు. కానీ, ఈ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది.

తాజాగా ఈ చిత్రంపై సందీప్ చేసిన కామెంట్స్ అందర్నీ షాక్‌కి గురి చేస్తున్నాయి. 'మైఖేల్' సినిమా ప్రేక్షకులకు నచ్చలేదు. థియేటర్స్‌లో కూడా ఈ సినిమా బాగా రన్ అవ్వలేదు. ఈ సినిమాకి రెవిన్యూ ఎంత వచ్చిందనే విషయాన్ని పక్కన పెడితే ఫైనల్ ఔట్‌పుట్ నాకే నచ్చలేదు. ఈ విషయాన్ని డైరెక్టర్‌తో చెప్పాను. సినిమాకి సంబంధించిన ఫుటేజ్ చాలా ఉంది. ఎడిటింగ్‌లో ఏదైనా మ్యాజిక్ చేసి ఉంటే అద్భుతంగా ఉండేది. కానీ, అలా జరగలేదు. అందుకే ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది' అన్నారు.

మేకప్ తీసేయమన్న మణిరత్నం: ప్రీతి జింటా

బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, మనీషా కొయిరాలా, ప్రీతి జింటా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'దిల్ సే': ఈ సినిమాకు కోలీవుడ్ స్టార్ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహించాడు. తాజాగా ఈ సినిమా విషయాలను గుర్తు చేసుకుంటూ.. 26 ఏండ్ల తర్వాత ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది.

ఈ సినిమాలో మణి సార్ నన్ను ఫస్ట్ చూడగానే నా దగ్గరకి వచ్చి ముఖం కడుక్కొని రమ్మని నవ్వుతూ చెప్పారు. అయితే నేను జోక్ చేస్తున్నారనుకున్నా. సార్.. నా మేకప్ పోతుంది అన్నాను. నాకు కూడా కావలసింది అదే.. దయచేసి మీ ముఖం కడుక్కోండి అన్నాడు. దీంతో మేకప్ తీసేశాను. ఆ తర్వాత తీసిన క్లోజ్ షాట్ అద్భుతంగా వచ్చింది. ఈ ఫొటో నా తొలి సన్నివేశంలోనిది. ఇంత అందమైన ఫొటో తీసిన మా ఫొటోగ్రఫీ డైరెక్టర్ సంతోష్ శివన్‌కు ధన్యవాదాలు అంటూ ప్రీతి జింటా రాసుకొచ్చింది. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

పులితోనూ కామెడీ చేశాడు..

కమెడియన్‌గా సినిమా రంగంలోకి ప్రవేశించి హీరోలుగా రాణించిన వారు భారతీయ చిత్ర పరిశ్రమలో చాలా మంది ఉన్నారు. ఇప్పుడు అదే కోవలో వెండి తెర మీద మీద తన హీరోయిజానికి ఉన్న అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఒక కమెడియన్ రెడీ అయ్యాడు.

తాజాగా ఈయన తన సినిమాకి సంబంధించి రియల్‌గా చేసిన సాహసం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. తమిళ చిత్రరంగంలో ఉన్న ఫేమస్ కమెడియన్స్ లో పుగళ్ కూడా ఒకరు.ఇతను చేసే కామెడీ కి తమిళనాడులో మంచి గిరాకీ ఉంది. తాజాగా ఈయన మిస్టర్ జూ కీపర్ అనే చిత్రంలో నటించాడు. నటించాడు అంటే కామెడీ క్యారక్టర్ అనుకునేరు హీరోగా ఆ చిత్రంలో ప్రధాన పాత్ర పోషించాడు. పైగా పుగళ్ కి హీరోగా జూ కీపర్ నే మొదటి సినిమా. ఆ సినిమా కథ యొక్క డిమాండ్ దృష్ట్యా పుగళ్ నిజమైన పులితో యాక్ట్ చెయ్యాలి. మొదట

అలా నటించడానికి భయపడ్డ పుగళ్ ఆ తర్వాత పులిని మచ్చిక చేసుకొని నటించాడు. ఈ విషయాన్ని పుగళ్ తాజాగా జరిగిన జూ కీపర్ సినిమా ఫంక్షన్‌లో చెప్పాడు.

4 జె స్టూడియోస్ పతాకంపై రాజా తంత్రం, ఐబా జాన్, లు మిస్టర్ జూ కీపర్ ని నిర్మించగా షెర్లిన్ కాంచాలా పుగళ్ తో జత కట్టింది. సురేష్ దర్శకుడుగా వ్యవహరిస్తున్నాడు. యువన్ శంకర్ రాజా సంగీత సారధ్యంలో తెరకెక్కిన జూ కీపర్ అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.అందుకు సంబంధించిన తేదీని కూడా మేకర్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

టీ20 వరల్డ్ కప్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తా : వార్నర్

ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ టీ20 ఫార్మాట్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటించనున్నట్లు తెలిపాడు. ఈ ఏడాది జూన్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై పలకనున్నట్లు వెల్లడించాడు. ఇప్పటికే వార్నర్ వన్డే, టెస్టు ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. తాజాగా పొట్టి ఫార్మాట్ రిటైర్మెంట్ గురించి ఆస్ట్రేలియా-వెస్టిండీస్ తొలి టీ20 అనంతరం చెప్పాడు.

'జట్టు విజయంలో కీలకపాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. ఇక్కడ భారీ స్కోరు చేయవచ్చు. నాకు సరికొత్తగా, కొత్త ఉత్సాహంతో ఉన్నట్లుగా అనిపిస్తోంది. టీ20 ప్రపంచకప్ ఆడాలని ఉంది. ఆ మెగాటోర్నీతో ముగించాలనుకుంటున్నా. వచ్చే అరు నెలలు ఎంతో కీలకం. ఇక ఇదే జట్టుతో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్తున్నాం. ఆ సిరీస్ మాకు ఎంతో కీలకం" అని డేవిడ్ వార్నర్ అన్నాడు. భారత గడ్డపై వన్డే వరల్డ్ కప్లో టీమ్ ఇండియాతో చివరి వన్డే మ్యాచ్ ఆడాడు. అలాగే, సిడ్నీ వేదికగా పాకిస్తాన్తో చివరి టెస్టు ఆడి సుదీర్ఘ ఫార్మాట్కు గుడ్ బై చెప్పాడు.

మహిళల అండర్-19 శాఫ్ ఛాంపియన్‌షిప్.. 'విజేతల' ప్రకటనపై తీవ్ర వివాదం!

అభిమానులు, ప్రత్యర్థి జట్టు ప్లేయర్‌ల ఒత్తిడికి తలొగ్గి విజేతను ప్రకటించడంపై భారత్ అభిమానులు తీవ్ర ఆభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అండర్-19 శాఫ్ మహిళల ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో భారత్-బంగ్లాదేశ్‌లో తలపడ్డాయి.

దాకా వేదికగా అండర్-19 శాఫ్ మహిళల చాంపియన్ షిప్ ఫైనల్‌లో తలపడిన భారత్, బంగ్లాదేశ్ జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించాల్సి వచ్చింది. తొలుత నిర్ణీత సమయంలో 1-1తో ఇరుజట్లూ నిలవగా మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. అక్కడా 11-11తో సమంగా నిలిచాయి. దీంతో విజేతను నిర్ణయించడంపై నిర్వాహకులు టాస్ వేశారు. ఇందులో భారత్ గెలిచినట్లు తొలుత ప్రకటించారు. దీనిపై బంగ్లాదేశ్ జట్టుతోపాటు అక్కడి అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు.

కొందరు ఫ్యాన్స్ మైదానంలోకి రాళ్లు, మంచినీటి సీసాలను విసిరినట్లు వార్తలు వచ్చాయి. చివరికి ఇరు జట్లను సంయుక్త విజేతగా నిర్ణయిస్తూ ప్రకటన చేయడం గమనార్హం. దాదాపు రెండు గంటల తర్వాత భారత క్రీడాకారిణులను కట్టుదిట్టమైన భద్రత నడుమ మైదానం వెలుపలికి తీసుకొచ్చారు. ఈ సంఘటనపై ఏఐఎఫ్ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ్ స్పందించారు.

"స్థానిక అభిమానుల నుంచి ఇలాంటి ప్రవర్తన ఊహించలేదు. టాస్ ద్వారా విజేతగా తేల్చిన తర్వాత.. బంగ్లా ఫ్యాన్స్ మాపై కొన్ని వస్తువులను విసరడం బాధించింది. అధికారులు కూడా మమ్మల్ని విజ్ఞప్తి చేయడంతో సంయుక్త విజేతలుగా ట్రోఫీని అందుకొనేందుకు అంగీకరించాం. మా క్రీడాకారులు, జట్టు సిబ్బందికి భద్రతను కల్పించడమే మా తొలి ప్రాధాన్యం" అని సత్యనారాయణ్ స్పష్టంచేశారు. అయితే, శాఫ్ నిర్వాహకులు తీసుకున్న ఈ నిర్ణయంపై భారత అభిమానుల నుంచి విమర్శలు వచ్చాయి. ఒత్తిడికి తలొగ్గి ఎలా నిర్ణయాలు తీసుకుంటారని సోషల్ మీడియాలో కామెంట్లు చేశారు. వివాదం సద్దుమణగకపోవడంతో చివరికి భారత్-బంగ్లాదేశ్ ఇరు జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించారు.

లంక కుర్రాడు డబుల్ సెంచరీ..

అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న తొలి వన్డేలో శ్రీలంక ఓపెనర్ నిస్సాంక డబుల్ సెంచరీ సాధించాడు. 139 బంతుల్లో అజేయంగా 210 పరుగులు చేశాడు. 20 ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో 25 ఏళ్ల నిస్సాంక లంక క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు.

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఆఫ్ఘన్లు.. లంకేయులను బ్యాటింగ్కు ఆహ్వానించారు. ఇదే వారు చేసిన మొదటి, చివరి తప్పు. బ్యాటింగ్కు దిగిన లంక బ్యాటర్లు అది నుంచే దూకుడు ప్రదర్శించారు. టీ20 తరహాలో బౌండరీల వర్షం కురిపించారు. తొలి వికెట్ నిస్సంక(210 నాటౌట్)- అవిష్క ఫెర్నాండో (88:88 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) జోడి 182 పరుగులు జోడించింది. వీరిద్దరూ ధాటికి పవర్ ప్లే ముగిసేసరికి లంక వికెట్ నష్టపోకుండా 90 పరుగులు చేసింది. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని ఫరీద్ అహ్మద్ విడగొట్టాడు.

ఆ తరువాత క్రీజులోకి వచ్చిన కుశాల్ మెండిస్(16) త్వరగా ఔటైనా.. సుధీర సమరవిక్రమ(45బీ 36 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మూడో వికెటు నిస్సంకతో కలిసి

125 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఒక ఎండ్ నుంచి సహచరులు వీడుతున్న మరో ఎండ్ నుంచి నిస్సంక నిలకడగా ఆడుతూనే వచ్చాడు. మొత్తంగా 139 బంతుల్లో ఎదుర్కొన్న అతడు 20 ఫోర్లు, 8 సిక్స్ సాయంతో 210 పరుగులు చేశాడు. దీంతో లంక నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్లు కోల్పయి 381 పరుగులు చేసింది. అఫ్ఘన్ పసలేని బౌలింగ్, పేలవ ఫీల్డింగ్ కూడా లంకేయుల భారీ స్కోర్‌కు ఒక కారణం.

యుపీఏ పాలనలో దేశ ఆర్థికం హస్తవ్యస్తం

- సంస్కరణల అమలులో విఫలం
- స్వల్పకాలిక ప్రయోజనాలపైనే దృష్టి పెట్టారు
- దేశ ఆర్థిక పునాదుల బలోపేతానికి చర్యలు శూన్యం
- ఆర్థిక క్రమశిక్షణ ఏమాత్రం పాటించలేదు
- యూపీఏ పదేండ్ల పాలనలో పెచ్చరిల్లిన అవినీతి
- పార్లమెంటుకు సమర్పించిన శ్వేతపత్రంలో కేంద్రం
- యుపీఏ విధానాలపై విరుచుకుపడ్డ నిర్మలాసీతారామన్

న్యూఢిల్లీ : యూపీఏ పదేండ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, అవినీతి పెచ్చరిల్లిపోయిందని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. దీర్ఘకాలిక ఆర్థిక పరిపుష్టికి యూపీఏ ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోలేదని, స్వల్పకాలిక ప్రయోజనాల కోసమే నిర్ణయాలు తీసుకొన్నదని ఆరోపించింది. 2004 నుంచి 2014 వరకు సాగిన యూపీఏ పాలనపై మోదీ సర్కారు రూపొందించిన శ్వేతపత్రాన్ని గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. పత్రాన్ని చదివి వినిపించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, ఎన్డీయే పదేండ్ల పాలనలో దేశం ఎంతో గొప్పగా ఆర్థిక ప్రగతి సాధించిందని చెప్పుకొచ్చారు. యూపీఏ పాలనలో ఆర్థిక క్రమశిక్షణ కొరవడటంతో ద్రవ్యలోటు భారీగా పెరిగిపోయిందని విమర్శించారు. మౌలిక వసతుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని, సామాజికాభివృద్ధి పథకాలకు నిధులను సక్రమంగా ఇవ్వలేదని దుయ్యబట్టారు. యూపీఏ పదేండ్ల పాలనలో సగటు ద్రవ్యోల్బణం 8.2 శాతంగా ఉండేదని, దానిని తగ్గించేందుకు ప్రభుత్వం ఏమీ చేయలేదని ఆరోపించారు. 2004లో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకు ఎంతో ఆరోగ్యంగా, 7 శాతం వృద్ధితో దూసుకుపోయిన ఆర్థిక వ్యవస్థను.. ఆ తర్వాత పదేండ్లలో తిరోగమనంలోకి తీసుకెళ్లారని విమర్శించారు. 2004 నుంచి 2014 వరకు ప్రధాన మంత్రిగా ఉన్న మన్మోహన్‌సింగ్ రాజ్యసభ పదవీకాలం గురువారమే ముగిసింది. అదేరోజు ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ మోదీ సర్కారు పార్లమెంటులో శ్వేతపత్రం ప్రవేశపెట్టడం గమనార్హం. మన్మోహన్‌సింగ్‌కు వీడ్కోలు పలుకుతూ ప్రధాని మోదీ పార్లమెంటులో మాట్లాడారు. మన్మోహన్‌సింగ్ ఆరోగ్యం సహకరించకపోయినా వీల్‌చైర్‌లో ఉంటూ కూడా కష్టపడి పనిచేశారని కీర్తించటం విశేషం.

యూపీఏ పదేండ్ల పాలనంతా తప్పుడు విధాన సాహసాలు, కుంభకోణాలే. 2014లో బొగ్గు కుంభకోణం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. 2జీ కుంభకోణం వల్ల భారత బిలికం రంగం ఎంతో విలువైన ఒక దశాబ్ద కాలాన్ని కోల్పోయింది.

శ్వేతపత్రంలోని వివరాలు..

ఎంతో ఆరోగ్యంగా, మరిన్ని సంస్కరణలకు సిద్ధంగా, వృద్ధిపథంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను యూపీఏ ప్రభుత్వం నిష్క్రియాపరత్వంగా మార్చేసింది.

1991లో ఆర్థిక సంస్కరణలు తెచ్చిన కాంగ్రెస్ పార్టీనే 2004లో మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆ ఘనతను కొనసాగించలేకపోవటంలో వైఫల్యం చెందటం విషాదం.

2008లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం ముగిసిన తర్వాత యూపీఏ ప్రభుత్వం ఏ దశలోనూ దేశ ఆర్థిక వృద్ధిని మళ్లీ పెంచలేకపోయింది. స్థూల ఆర్థిక పునాదులను బలహీనపర్చింది. అందులో ఒకటి ధరల స్థిరత్వం.

బ్యాంకింగ్ సంక్షోభం యూపీఏ ప్రభుత్వ అవకీర్తుల్లో ప్రధానమైనది. ఈ సంక్షోభం వల్ల భారీ సంపద దోపిడీకి గురైంది.

విదేశీ వాణిజ్య అప్పులపైనే ఆధారపడటంతో ఆర్థికవ్యవస్థ ప్రమాదంలో పడింది.

2008లో వచ్చిన ఆర్థిక మాంద్యానికి విరుగుడుగా యూపీఏ ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపనలు అసలు సమస్యకు మించి దుష్ప్రభావాలు చూపాయి.

పబ్లిక్ ఫైనాన్స్ నిర్వహణ ప్రమాదకర స్థితిలోకి వెళ్లింది. ద్రవ్యలోటు అర్థికవ్యవస్థకు శరాఘాతంగా మారింది.

ఆర్థిక వ్యవస్థ ఆస్తవ్యస్త నిర్వహణ వల్ల ద్రవ్యలోటు అంచనాలను మించిపోయి, అప్పులు నిర్ణయించినదానికంటే 27 శాతం అధికం అయ్యాయి.

అర్థిక వ్యవస్థకు ద్రవ్యలోటు మోయలేని భారంగా మారింది.

యూపీఏ ప్రభుత్వం మార్కెట్ నుంచి అప్పులు అడ్డగోలుగా తీసుకోవటమే కాకుండా.. వాటిని అధికంగా అనుత్పాదక రంగాల్లోనే ఖర్చుచేసింది.

మౌలిక వసతుల అభివృద్ధిలో కుంటుపాటు నిర్లక్ష్యం, లాజిస్టికల్ రంగంలోని సవాళ్లను పరిష్కరించకపోవటంతో పారిశ్రామికరంగ వృద్ధి తీవ్రంగా ప్రభావితమైంది. యూపీఏ ప్రభుత్వం అతిగా రెవెన్యూ వ్యయం చేసిందని ఆర్బీఐ కూడా తేల్చింది.

ప్రణాళికా రచన, అమలులో లోపాలవల్ల సామాజికాభివృద్ధి పథకాలకు కేటాయించిన నిధుల్లో చాలావరకు ఖర్చు కాకుండా మిగిలిపోయాయి.

వైద్యరంగంలో మౌలిక వసతుల కల్పనలో జరిగిన నిర్లక్ష్యం భారతీయ కుటుంబాలకు తీవ్ర వేదనను మిగిల్చింది.

నిధుల్లో అత్యధికం ఉత్పాదకత రంగాలకు కాకుండా, అనుత్పాదక రంగాలకే కేటాయించటానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది.

దేశానికి అత్యంత కీలకమైన రక్షణ సన్నద్ధతతోపాటు దేశ దీర్ఘకాలిక అభివృద్ధిపై యూపీఏ ప్రభుత్వం ఏనాడూ ఎవరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవటంతో విధానాలు నిస్తేజం అయిపోయాయి.

సముద్రతీర జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధిని యూపీఏ నిషేధించింది.

దేశంలో అతిపెద్ద విద్యుత్తు సంక్షోభం యూపీఏ హయాంలోనే ఏర్పడిందన్న విషయం గుర్తుంచుకోవాలి. 2012లో 62 కోట్లమంది అంధకారంలోకి వెళ్లిపోయారు. దేశ భద్రత ప్రమాదంలో పడింది. నాడు విద్యుత్తు సమస్యలపై అంతర్జాతీయ సంస్థలు పదేపదే గుర్తుచేశాయి.

ప్రభుత్వ వ్యవస్థ, విధానాలు అక్రమ సంపాదనకు ఎలా ఆలవాలం అయ్యాయో చెప్పేందుకు బంగారం ఎగుమతి-దిగుమతిపై 80:20 నిష్పత్తి పథకమే ఉదాహరణ. యూపీఏ హయాంలో నిర్ణయాల్లో స్తబ్దతకు ఉదాహరణలు కోకొల్లలు.

దేశంలో డిజిటల్ రంగం స్వయంసమృద్ధికి గుర్తుగా నిలిచిన ఆధార్ కూడా యూపీఏ పాలనలో ఇబ్బందులపాలైంది.

దేశ రక్షణ సన్నద్ధత విషయంలో యూపీఏ ప్రభుత్వం రాజీపడింది. రక్షణ రంగంలో అనేక కుంభకోణాలు వెలుగుచూశాయి. అనేక అభివృద్ధి పథకాలు కుంటుపడ్డాయి.

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోరుతుండగా, యూపీఏ ప్రభుత్వం అస్థిర విధానాలను దేశానికి అందించింది.

యూపీఏ పారిశ్రామిక నిరుత్సాహ విధానాలతో చాలామంది దేశీయ పెట్టుబడిదారులు విదేశాలకు వెళ్లిపోయారు.

వాజ్‌పేయి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేసి, అద్భుత సంస్కరణలు ప్రవేశపెట్టినా ఆ తర్వాత వచ్చిన యూపీఏ ప్రభుత్వం వాటిని కొనసాగించలేకపోయింది.

భారత ఆర్థిక వృద్ధి మందగమనానికి అంతర్జాతీయ కారణాలతోపాటు దేశీయ కారణాలు కూడా ప్రధాన కారణమేనని 2012-13 ఆర్థిక సర్వేనే స్పష్టంచేసింది.

2008లో వచ్చిన ఆర్థిక మాంద్యాన్ని (2008 ఆర్థిక మాంద్యానికి భారత్ గురికాలేదు) చూసి కూడా యూపీఏ ప్రభుత్వం తన విధానాలపట్ల పశ్చాత్తాపపడలేదు. అప్పులు చేస్తూనే పోయింది.

ఆర్థిక వ్యవస్థకు చికిత్స చేశాం..

మా (ఎన్డీయే) ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉన్నది. మేం రాగానే అత్యవసరంగా చేపట్టాల్సిన చర్యలను గుర్తించి ఆర్థిక వ్యవస్థకు చికిత్స చేశాం. దీంతో దేశం అసాధారణ లక్ష్యాలను చేరుకొన్నది. నల్లధనాన్ని అరికట్టేందుకు నిరంతర చర్యలు చేపట్టాం. అదే సమయంలో ఆరోగ్యకరమైన వ్యాపార వాతావరణాన్ని సృష్టించాం.

స్థూలంగా ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేసేందుకు 2014 నుంచి అనేక సాహసోపేత సంస్కరణలు చేపట్టాం. దీంతో అర్థిక వ్యవస్థ పెళుదనం నుంచి ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది.

నేషన్ ఫస్ట్ అనే మా విధానంలో భాగంగా దేశంలో నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించాం. ఇవి దేశానికి ఎంతో కీలకం. అంతర్జాతీయ వాణిజ్య గొలుసుతో అనుసంధానమయ్యేందుకు కూడా ఎంతో ముఖ్యం.

మేం అధికారంలోకి వచ్చినప్పుడు దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం రోజుకు 12 కిలోమీటర్ల చొప్పున ఉండగా, 2023 నాటికి రోజుకు 28 కిలోమీటర్లకు పెంచాం.

2014లో విదేశీ మారక నిల్వలు 303 బిలియన్ డాలర్లు ఉండగా, 2024 జనవరి నాటికి 617 బిలియన్ డాలర్లకు పెంచాం. నిర్మాణాత్మక జీఎస్టీ వ్యవస్థను తెచ్చాం.

నిజమైన సహకార సమాఖ్య స్ఫూర్తితో అభివృద్ధిలో అందరికీ సమభాగస్వామ్యం కల్పించాం.

యూపీఏ ప్రభుత్వ అస్తవ్యస్త ఆర్థిక, ద్రవ్య విధానాల వల్ల ఆ ప్రభుత్వ చివరి రోజుల నాటికి దేశ వృద్ధి సామర్థ్యం తీవ్రంగా పడిపోయింది. దీంతో ఆర్థిక వ్యవస్థ పెడసరిగా తయారైంది. 2004 కంటే ముందు ఉన్న ప్రభుత్వాలు చేపట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల యూపీఏ ప్రభుత్వం లాభపడింది. కానీ, ఆ విధానాలను కొనసాగించటంలో విఫలమైంది.

సభ్యులకు బీజేపీ విప్

న్యూఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు శనివారంతో ముగియనున్న నేపథ్యంలో తమ పార్టీ సభ్యులకు బీజేపీ శుక్రవారంనాడు విప్ జారీ చేసింది. పార్లమెంటులో కీలక అంశాలపై చర్చ ఉన్నందున 10వ తేదీన ఎంపీలంతా తప్పనిసరిగా ఉభయ సభలకు హాజరుకావాలంటూ మూడు లైన్ల విప్‌లో ఆదేశించింది. 'ఫిబ్రవరి 10వ తేదీన లోక్‌సభ, రాజ్యసభలో కొన్ని కీలక అంశాలను చర్చకు తెచ్చి, వాటిని ఆమోదించడం జరుగుతుంది. ఈ విషయాన్ని పార్టీ ఎంపీలందరికీ తెలియజేస్తున్నాం. ఉభయ సభల సభ్యులు తప్పని సరిగా హాజరై ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరుతున్నాం" అని లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు వేర్వేరుగా జారీ చేసిన విప్‌లో ఆ పార్టీ పేర్కొంది.

కాగా, ఇప్పటికే సుమారు 60 పేజీల శ్వేతపత్రాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టారు. 2004 నుంచి యూపీఏ ప్రభుత్వం సంస్కరణలు గాలికి వదిలేసిందని, దేశ పటిష్టత కోసం గత బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం చేసిన కృషిని కొనసాగించడంలో విఫలమైందని ఆ శ్వేతపత్రంలో తప్పు పట్టింది. రక్షణరంగంలో కుంభకోణాలు చోటుచేసుకున్నాయని, రక్షణ సన్నద్ధతపై రాజీపడ్డారని, ఆయుధాల సేకరణలో జాప్యం జరిగిందని యూపీఏ పాలనను ఎండగట్టింది. బొగ్గు కుంభకోణాన్ని ప్రస్తావిస్తూ పక్షపాతవైఖరితో కోల్ బ్లాక్ కేటాయింపులు జరిగాయని శ్వేతపత్రం ఆరోపించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 9వ తేదీతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగియాల్సి ఉండగా, ఒకరోజు అదనంగా (10వ తేదీ వరకూ) సమావేశాలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ పొడిగించింది.

పార్లమెంట్ క్యాంటిన్‌లో ఎంపీలతో కలిసి లంచ్ చేసిన ప్రధాని

ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి భోజనం చేసేందుకు వివిధ పార్టీలకు చెందిన 8 మంది ఎంపీలకు ఆహ్వానం లభించింది. బీజేపీ ఎంపీలు హీనా గవిట్, కోన్యాక్, జమ్యాంగ్ నంగ్యాల్, ఎల్ మురుగన్, టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు, బీఎస్పీ ఎంపీ రితేష్ పాండే, బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్ర పార్లమెంట్ క్యాంటిన్‌లో ప్రధాని మోదీతో కలిసి లంచ్ చేశారు.

మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ప్రధానితో లంచ్‌కు సంబంధించి ఎంపీలకు సమాచారం అందించినట్టు తెలిసింది. పదండి మీకో పనిష్‌మెంట్ ఇవ్వాలని ప్రధాని ఈ సందర్భంగా ఎంపీలతో అన్నట్టు సమాచారం. ఇక ప్రధానితో విందు అరగించిన ఎంపీలు శాకాహార భోజనంతో పాటు క్యాంటిన్‌లో రాగి లడ్డూలను ఆస్వాదించారు.

ఎన్ని సమన్లు పంపితే అన్ని పాఠశాలలు ఓపెన్ చేస్తా : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థలు తనకు ఎన్ని సమన్లు పంపాయో.. ఢిల్లీ నగరంలో అన్ని పాఠశాలలను తెరుస్తానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీలోని మయూర్ విహార్ ఫేజ్-3లో ప్రభుత్వ పాఠశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు.

బీజేపీ ఈ దేశానికి అతిపెద్ద ఉగ్రవాదిగా మారిందన్నారు. కేంద్రం పరిధిలోని అన్ని దర్యాప్తు సంస్థలన్నింటినీ తనపైకి బీజేపీ ప్రభుత్వం ఉసిగొల్పుతుందన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించి, పేదరికాన్ని రూపుమాపుతామన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చాలా అద్భుతమైన పాఠశాలలను ప్రారంభించాం.

ఇదీవల అనేక కొత్త పాఠశాలలు ప్రారంభించామని గుర్తు చేశారు. వీటిలో 1.5 లక్షల మంది పిల్లలకు చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు.

ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే ఆప్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాత స్కూల్ భవనాలను కూల్చేసి, అధునాతన సదుపాయాలతో కొత్త భవనాలను నిర్మించామని తెలిపారు. ల్యాబ్‌లు, లైబ్రరీలు, తరగతి గదులను అద్భుతంగా నిర్మించామని కేజ్రీవాల్ చెప్పారు.


శంఖారావం
కదలిరండి తెలుగుదేశం కార్యకర్తలారా
TEAM YELLOW